సైనిక స్కూలు-కోరుకొండ 1986 ప్రవేశ పరీక్షలు! దరఖాస్తులకు 1-11-85 చివరి తేదీ
1-7 తరగతి వారికి 10-12 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలురకు మాత్రమే. రక్షణశాఖ, సైనిక మాజీసైనిక ఉద్యోగుల పిల్లలకు రిజర్వేషన్లు కలవు. షెడ్యూల్డు తెగలవారికి ప్రత్యేక రిజర్వేషన్లు.
స్థాపితము 1962 పూర్తి వివరములకు ఫోన్ 22084
శ్రీవిద్యావిహార్ (ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)
లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు-522006
బందరు రోడ్డు పారిపోవిడి, సూర్యారావుపేట విజయవాడ 2

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 181 - Licenced to post Without prepayment — హైదరాబాదు - శనివారం - 9-11-1985 సంపుటం - 72 - సంచిక: 218 - పుటలు: 8 - వెల: 70 పైసలు * HYDERABAD EDITION

ఆధునీకరణ, యాజమాన్య పద్ధతుల్లో మార్పు : ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 8: అభివృద్ధి వేగం పెరిగి ఆర్థికవ్యవస్థ పట్టిపైకి దక్కి, ఈ పునాదులపై మనం ఇప్పుడు దేశ భవిష్యత్తు సాధించాలని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పారు.

ఏడవ పంచవర్ష ప్రణాళికపై చర్చకు జాతీయ అభివృద్ధి మండలి రెండురోజుల సమావేశాన్ని ప్రధాని శుక్రవారం ఇక్కడ ప్రారంభించారు. "ఆధునీకరణ కొనసాగించితీరాలి. ఇతర ప్రపంచదేశాలతో సాటివారిగా మనం వ్యవహరించగలగాలి అని ఆయన అన్నారు.

తమ ప్రభుత్వం దారిద్ర్యంపై సర్వశక్తితో, పట్టుదలతో పోరాడాగలదని ప్రజల దారిద్ర్యభారం తగ్గించలేకపోతే అభివృద్ధి సామాజికంగా అర్థవంతం కాదని ప్రధాని అన్నారు.

మనదేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో బాగున్నదని శ్రీ రాజీవ్‌గాంధీచెప్పారు. సైన్సు, సాంకేతిక రంగాలలో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల కంటె ముందుకు నడిపించడానికి ప్రభుత్వం తనకృషిని కేంద్రీకరిస్తుందని ఆయన అన్నారు.

కీలకరంగాల్లో ప్రభుత్వం పలు పరిశోధన కేంద్రాలను నెలకొల్పగలదని ప్రధాని ప్రకటించారు.

ఏడవ ప్రణాళికలో ప్రభుత్వరంగానికి రు. 1.80000 కోట్ల కేటాయింపులు చేయదలచామని, దేశం ఇంత బలమైన స్థితిలో వుండటానికి ఆరవ ప్రణాళిక సాధించిన విజయాలు కారణమని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

ఆరవప్రణాళికలో ఉద్దేశించిన అయిదు శాతం ఆర్థికాభివృద్ధిని సాధించాం. వ్యవసాయరంగం, ముఖ్యంగా ఆహార ఉత్పత్తిలో మనిది విజయం గణనీయమైనది. తిండి, ఆయిల్, విద్యుత్తు, సిమెంటు, ఎరువుల వంటి కీలక పారిశ్రామిక రంగాలలో మంచి అభివృద్ధి సాధించాం. ఆరవ ప్రణాళిక దేశంలో [illegible] పేదరికం, దారిద్ర్యస్థితిలో వున్నవారి సంఖ్య ఈ ప్రణాళికాకాలంలో చెప్పుకోతగినంత తగ్గింది అని శ్రీ రాజీవ్‌గాంధీ తెలిపారు.

ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చి విదేశీ కాణిజ్య చెల్లింపులు సమతూకంలో వుండేట్టు చూసుకుంటూ ఇదంతా సాధించగలిగాం. ఏ లాంటి స్థితిలోనైనా ఇది గర్వించదగ్గ విషయం.

అంతర్జాతీయ పరిస్థితి దృష్టిలో పెట్టుకుని చూస్తే దీన్ని మన విజయంగా భావించాలి, వర్ధమాన దేశాలే గాక, సంపన్న దేశాలు కూడా ఆర్థికంగా ఇబ్బందుల్లో పడ్డ సంవత్సరాల్లో ఇది సాధించడం అని ప్రధాని అన్నారు.

ఏడవ ప్రణాళికకు కావలసిన వనరుల సమీకరణకు బ్రహ్మాండమైన కృషి జరగవలసి వుంటుంది. అభివృద్ధిని, పొదుపును, పెట్టుబడులను ప్రోత్సాహించేందుకు, సాంఘిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు అనువుగా దేశ ఆర్థిక విధానాలను మార్చవలసి వుంటుంది అని ఆయన చెప్పారు.

వ్యవసాయాభివృద్ధి మరింత వేగంగా, విరివిగా సాగాలని శ్రీ రాజీవ్ గాంధీ కోరారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో, స్వీకరించడంలో ప్రభుత్వరంగ పరిశ్రమలు నాయకత్వం వహించాలని ప్రధాని పిలుపు ఇచ్చారు. ఉత్పాదకత, సమర్థత, కొత్త క్రమ సంస్కృతి దేశ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ సంస్థలు ప్రవేశ పెట్టాలని ఆయన కోరారు.

వ్యవసాయిక సమస్య గురించి ప్రస్తావిస్తూ భూ సంస్కరణలు, కమతాల ఏకీకరణ సామాజిక న్యాయానికి అవసరమని ప్రధాని అన్నారు.

కేంద్ర మంత్రిత్వశాఖల మంత్రి శ్రీవిద్యాచరణ్ శుక్లా అధ్యక్షతన యోజనాసంఘ సభ్యులు పూర్తిగా మార్పవలసివుందని ఆయన చెప్పారు.

దారిద్ర్యంలో వున్న కుటుంబాలకు అత్యధిక సహాయం అందే రీతిలో దారిద్ర్య నిర్మూలన కార్యక్రమంలో మార్పులు చేస్తామని విస్తరిస్తామని, శ్రీ రాజీవ్ గాంధీ అన్నారు. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను గ్రామ ప్రాంతాల్లో విస్తరిస్తామని ఆయన తెలిపారు.

లఘు పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం ద్వారా మరింత సమర్థంగా పని చేయడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రధాని వాగ్దానం చేశారు.

జనాభా పెరుగుదలను అరికట్టకపోతే అభివృద్ధి ఫలితాలు సామాన్య ప్రజలకు పూర్తిగా అందవని ప్రధాని హెచ్చరించారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలలో మార్పులు చేయడం అవసరమని ఆయనసూచించారు.

సామాజిక న్యాయంతో కూడినపంపిణీ వ్యవస్థను విస్తరిస్తామని, దాని వలన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిత్యావసర వస్తువులు సమంజసమైన ధరలకు లభిస్తాయని ప్రధాని హామీ ఇచ్చారు. అధిక శాతం జనాభా కేంద్రీకృతమైన మార్పు ప్రాంతానికి, పెట్టుబడులకు వ్యవసాయిక విస్తరణాన్ని వ్యాపింప చేయటం ద్వారా ప్రాదేశిక అసమానతలను తొలగిస్తామని ఆయన అన్నారు.

పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించిన మనం ఇప్పుడు సాంకేతికాన్ని పెంచుకోవటానికి మరింత నాణ్యతకల వస్తువులను తక్కువ ధరలకు అందించటానికి కృషిచేయాలని ప్రధాని అన్నారు. ఈ లక్ష్యాన్ని పాటించిన సాంకేతిక విజ్ఞానంతో సాధించగలమని ఆయన హెచ్చరించారు.

క్రామిక శక్తిని అధికంగా ఉపాధి అవకాశాలు కల్పించటం తమ లక్ష్యమని, ప్రస్తుత ప్రణాళికలో నిరుద్యోగానికి తావులేకపోగా పూర్వంవున్న నిరుద్యోగాన్ని తగ్గించటం ప్రధాన విషయమని ఆయన చెప్పారు. భూ సంస్కరణలు, సంస్థాగతమైన మార్పుల

(2 వ పేజీ చూడుడు)

కలైడోస్కోప్

ఇంట్లో పనికి ఒళ్ళు వొంగని వాడివి రేపు కార్యకర్తగా చేరి పార్టీకి ఏం సేవచేస్తావ్?

కేరళలో మధ్యంతర ఎన్నికలు

న్యూఢిల్లీ, నవంబర్ 8 కేరళలో త్వరలో మధ్యంతర ఎన్నికలు జరగవచ్చునని తెలుస్తున్నది.

మధ్యంతర ఎన్నికలు జరిపే ప్రతిపాదన పరిశీలింపబడుతున్నదని. అయితే ఈ విషయమై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ కె. కరుణాకరన్ ప్రకటించారు.

ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలిస్తున్న యు.డి.ఎఫ్.లోని ఏకీకృత పక్షమూ మధ్యంతర ఎన్నికలు జరిపే ప్రతిపాదనను వ్యతిరేకించలేదని చెప్పారు.

ఎన్నికలు జరపాల్సివస్తే అందుకు తమకెట్టి అభ్యంతరంలేదని యు.డి.ఎఫ్.లోని ఇతరపక్షాలు సూచించినట్టు ఆయన చెప్పారు.

మధ్యంతర ఎన్నికలను జరపాలని కోరడం రాజకీయప్రయోజనాలను ఆశించి కాదని ఆయన చెప్పారు. ఐదవ పంచవర్ష ప్రణాళికను సమర్థంగా అమలు పరచడానికి మధ్యంతర ఎన్నికలు జరపడం మంచిదా లేక వచ్చే కాలం పూర్తయ్యేవరకు ఆగడం మంచిదా అని ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నదని ఆయన చెప్పారు.

కేంద్ర ప్రతిపాదిత పథకాలు రద్దుచేసి వాటి కేటాయింపులు రాష్ట్రాల కివ్వాలి

న్యూఢిల్లీ, నవంబరు 8: లక్ష్యాన్ని సాధించడానికి వివిధ రంగాల సహాయపడేందుకుగాను ఏ న్న మొత్తాలు కేంద్ర ప్రతిపాదిత పథకాలన్నిటినీ వ్యూహాలను, కార్యక్రమాలను నిర్దేశించ పోడుపు క్రింద పేర్కొనిన నిధుల వెంటనే రద్దుచేసి, వాటికి కేటాయించిన లేదని తగిన కేటాయింపులు చేయలేదని మొత్తంలో 66శాతానికి బదులు 90శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని కోరాడు.

కేంద్ర ప్రతిపాదిత పథకాలన్నిటినీ వెంటనే రద్దుచేసి, వాటికి కేటాయించిన మొత్తాలనన్నింటిని రాష్ట్రాలకు బదలాయించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కోరారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ అంతర రాష్ట్ర ప్రాధాన్యతగల పథకాలను, ప్రయోగాత్మక పథకాలను మాత్రమే రద్దు చేయకుండా అమలు జరపాలని ఆయన అన్నాడు. వాటికి ప్రస్తుతం కేంద్ర ప్రతిపాదిత పథకాలకు చేసిన కేటాయింపులో 10 శాతం డబ్బు కేటాయించాలన్నాడు.

కేంద్ర ప్రతిపాదిత పథకాల విషయంలో కోరుతున్న వివరాలు, విధించిన వరతులు చూస్తే రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్న తీరులో ఏ మాత్రం విశ్వాసం లేదని తెలుపుతున్నదని, ఈ పరిస్థితి అసమర్థతకు దారి తీస్తుందని శ్రీ రామారావు విమర్శించాడు. 100 కోట్లు రుణము తీసుకునే ఒక పారిశ్రామిక సంస్థను అడిగే ప్రశ్నలకన్నా 1కోటి పుచ్చుకునే రాష్ట్ర ప్రభుత్వాలను ఎక్కువ ప్రశ్నలు అడుగుతున్నారని ఆయన అన్నాడు.

ముసాయిదా ప్రణాళికలో ప్రజలకు ఆహారం, వస్త్రం, నివాసం కల్పించడానికి ప్రాధాన్యత నివ్వడాన్ని ప్రస్తావించి ఈ తీసివేసిన తరువాత ఎలాంటి ప్రత్యామ్నాయ పద్ధతిని ప్రవేశపెట్టలేదని, ద్రవ్య సంబంధమైన క్రమశిక్షణను ప్రవేశపెట్టవలసిన అవసరమున్నదని శ్రీ రామారావు అన్నాడు.

ఎన్టీఆర్ డిమాండ్

కేంద్రం మార్కెట్‌నుండి సేకరించే రుణాలలో 80 శాతం మాత్రమే రాష్ట్రాలకు యిస్తున్నారంటూ, ఈ రుణాలను కూడా కేంద్రం రాష్ట్రాలు సమంగా పంచుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

ప్రణాళిక పెట్టుబడులకు అదనపు వనరుల సేకరణ బాధ్యతను కేంద్రం, రాష్ట్రాలు దాదాపు సమంగా పంచుకుంటున్నాయని, గ్రామీణ మార్కెట్ రుణాలను సమంగా పంచుకోవాలని ఆయన వాదించాడు. అదనపు ద్రవ్యధారాల సేకరణకు ఓవర్ డ్రాఫ్టులు తీసుకునే వసతులను తగ్గించాలని ఆయన అన్నాడు.

రాష్ట్రాలకు అధికారాలను పెంచాలని శ్రీ రామారావు గట్టిగా వాదించాడు. లోటుబడ్జెట్టులు విధానంవల్ల కేంద్రం సేకరించే వనరులు కేంద్రం రాష్ట్రాల మధ్య సమంగా పంచవలసి వస్తాయని ఆయన అన్నాడు.

మన రాష్ట్రంలో గడచిన కొన్ని సంవత్సరాలలో చాలా భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలు ప్రారంభించడం జరిగినదని, దీనివల్ల కొరత వలన అవి పూర్తిగాకుండాఅలాగే కొనసాగుతున్నాయని, గమనించాలని ఎండ్లుగా పూర్తిగాకుండా వున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు గల రాష్ట్రాలకు ప్రత్యేక కేటాయింపులను కేంద్రం చేయాలని శ్రీ రామారావు కోరాడు.

2000 సంవత్సరంనాటి భవిష్యత్‌ను గురించి జాతీయ స్థాయిలో చర్చజరగాలని భవిష్యత్ అవకాశాలను పరిశీలించేందుకు ఒక పంచవత్సరం తరువాత జాతీయాభివృద్ధి మండలి సమావేశం కావాలని ఆయన కోరాడు. ప్రభుత్వ పరిపాలనా సౌకర్యాలను ఇలోదికంగా పలవంతంగా వుపయోగించేందుకు వీలుగా అవసరమైన సంస్థాగత స్థూలస్వరూపాన్ని పరిశీలించేందుకు నివుణుల సంఘాన్ని నియమించవచ్చునని ఆయన సూచించాడు.

ఎన్టీఆర్ తెలుగు

జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు తెలుగులో ప్రసంగించటం ప్రారంభించగా కొందరు కాంగ్రెస్(ఐ) ముఖ్యమంత్రులు అభ్యంతరాల తెలిపారు.

ఆయన విధిగ ప్రసంగాన్ని అనువాదం చేయవలసిన అధికారిక పద్ధతిమాదాడుకు ముందు కొంత అయోమయంలో పడి, తర్వాత లిఖిత ప్రసంగాన్ని తర్జుమా చేయటం ప్రారంభించాడు. అప్పుడు ప్రధాని శ్రీ రాజీవ్ లిఖిత ప్రసంగం పైపు ముఖ్యమంత్రి దృష్టిని దక్కిస్తులతో మళ్ళించాడు.

గత సంవత్సరం వాకౌట్‌పై రగడ

న్యూఢిల్లీ, నవంబరు 8: గత సంవత్సరం జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా తీర్మానంపుకు విరసనగా జాతీయాభివృద్ధి మండలి సమావేశం నుండి కొందరు ముఖ్యమంత్రులు జరిపిన వాకౌట్ ప్రస్తావన ఈ సమావేశంలో వచ్చింది.

వాయు జరిపిన వాకౌట్‌ను ఖండిస్తూ మండలి ఆమోదించిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే డిమాండు చేశాడు. అప్పుడు జరిపిన వాకౌట్ కొన్ని ప్రజాస్వామ్య విలువలను తుడిచిపెట్టటానికి వ్యతిరేకంగా జరిగింది మాత్రమే కాని ఒక ప్రత్యేక వ్యక్తికి వ్యతిరేకంగా కాదని అయన అన్నాడు.

వాకౌట్‌ను ఖండిస్తూ తీర్మానించటం "నీతిరహిత్య"మని ఆయన అభివర్ణించాడు. హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ ఆ మాటకు అభ్యంతరం తెలిపాడు. శ్రీ హెగ్డే తన అభిప్రాయాలను గత సమావేశంలోనే తెలిపి వుండవలసిందని ప్రధాని శ్రీ రాజీవ్ అన్నాడు. గత సంవత్సరం శ్రీ రాజీవ్‌గాంధీ అస్సాంలో వుంటే అటువంటి తీర్మానం ఆమోదించి వుండేవాడు కాదని శ్రీ హెగ్డే అన్నాడు.

ఆ తీర్మానాన్ని ప్రతిపాదించిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ అతీర్మానంలో వాకౌట్ పట్ల విచారం మాత్రమే ప్రకటించామని తెలిపాడు. ఇంతలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా జోక్యం చేసుకుని "శ్రీ మతి గాంధీ యిక లేదు కనుక ఈ విషయం చెలరేగవలసిన అవసరం లేదు"అని అన్నాడు.

ఇదిలా వుండగా మండలి సమావేశంలో శ్రీ హెగ్డే వంపిణీ చేసిన పత్రంలో మహాన్ కమిటీ నివేదిక ఆమలులో జాప్యం జరిగితే హింసాత్మక ప్రదర్శనలు, ఉద్యమాలు చెలరేగవచ్చునని శ్రీ హెగ్డే హెచ్చరించాడు.

కర్నాటకలో మహారాష్ట్ర, కేరళ సరిహద్దులపై మహాన్ కమిటి నివేదిక తక్షణం అమలు జరపటం అత్యవసరమని, దానివల్లనే కర్నాటక ప్రజలు తృప్తిచెందుతారని శ్రీ హెగ్డే అన్నాడు. బెల్గాం గురించి తమ పార్టీ సహచరుడు శ్రీ మధు దండావతే చేసిన డిమాండు ఆయన వ్యక్తిగత మైనదని కూడా శ్రీ హెగ్డే పేర్కొన్నాడు.

శ్రీ హెగ్డే వంపిణీ చేసిన పత్రంలో టి.వి., రేడియో ప్రసారాలలో రెండవ భాషలను రాష్ట్రాలకు కేటాయించాలని కోరాడు.

వీటిపై కేంద్రం నిర్ణయం చేలాయించటం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నాడు. కేంద్రం పై దేశ, జాతీయ, పట్టణ ప్రసారాలను నియంత్రించే చట్టం వచ్చునని, గ్రామీణ, విద్యావిషయక ప్రసారాలను రాష్ట్రాలకు వదలి వేయాలని ఆయన డిమాండు చేశాడు.

ప్రధాని కోరుతున్న సాంకేతిక విజ్ఞానం, అదునికీకరణ "మౌలికమైన వాస్తవికత"లను గమనించటం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డే హెచ్చరించాడు.

21వ శతాబ్దంలోకి నడవటం మాట అందువల్ల ప్రాదాన్యతల విషయం పునరాలోచించాలని ఆయన అన్నాడు. దేశం 21 వ శతాబ్దంలోకి నడుచుతూ, పేదలను 19 శతాబ్దంలో వుంచే అభివృద్ధిని సమర్థించలేదని ఆయన చెప్పాడు గత ఆదు ప్రణాళికలలో "అయిదు వత్రాల సంస్కృతి" కల భారతదేశం దారిద్ర్యం, నిరుద్యోగం, ఆకలి, నిరక్షరాస్యతల భారతదేశం అని రెండు పర్వ్ రాయిన. ఆ రెంటిని అనుసందించవలసిన అవసరం వుందని శ్రీ హెగ్డే అన్నాడు.

ఎన్టీఆర్ తెలుగు

అందువల్ల ప్రాదాన్యతల విషయం పునరాలోచించవలసిన అవసరమున్నదని ఆయన అన్నాడు. దేశం 21 వ శతాబ్దంలోకి నడుచుతూ, పేదలను 19 శతాబ్దంలో వుంచే అభివృద్ధిని సమర్థించలేదని ఆయన చెప్పాడు గత ఆదు ప్రణాళికలలో "అయిదు వత్రాల సంస్కృతి" కల భారతదేశం దారిద్ర్యం, నిరుద్యోగం, ఆకలి, నిరక్షరాస్యతల భారతదేశం అని రెండు పర్వ్ రాయిన. ఆ రెంటిని అనుసందించవలసిన అవసరం వుందని శ్రీ హెగ్డే అన్నాడు.

7 ఎకరాలకోసం రాజకీయాల్లో చేరను, నేనుగారామారావునుకలవను:అక్కినేని

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 8: అన్నపూర్ణ స్టూడియో నిర్మాణానికి తమకు భూమిని విక్రయించే ముందు ప్రభుత్వం ఎటువంటి షరతులు విధించలేదని, ఇన్నిసంవత్సరాలలో స్టూడియోను నిర్మించాలని పేర్కొనలేదని ప్రముఖ సినీ హీరో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నేడు స్పష్టంచేశారు.

ఏడెకరాల భూమి కోసం తాను రాజకీయాల్లో చేరనని, తనకుతానైనా శ్రీ రామారావును కలుసుకోనని శ్రీ నాగేశ్వరరావు తెల్పారు.

భూమిని వినియోగించడంలో షరతులను తాము ఉల్లంఘించినట్లు హైదరాబాద్ కలెక్టర్ చేసిన ప్రకటనలో వాస్తవం లేదని, ఆ నడు షరతులు లేవని ప్రెస్ క్లబ్‌లో జరిగిన క్రిక్కిరిసిన విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన తెలిపాడు. 5 వేల రూపాయలకు ఎకరా చొప్పున 22 ఎకరాల భూమిని తమకు విక్రయించారని చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఈ విధంగా విక్రయిస్తున్నట్లు అగ్రిమెంట్‌లో పేర్కొన్నారని ఆయన వివరించారు. ఇకపోతే భూమిని నిర్దిష్ట కార్యక్రమానికి వినియోగించ లేదని తాము, మాకా ఉపాధ్యక్షుడితో కూడిన కమిటీ కూడా అభిప్రాయం పడిందని కలెక్టర్ పేర్కొనడాన్ని ప్రస్తావిస్తూ ఆ కమిటి ఎప్పుడు తమ స్టూడియోను సందర్శించలేదని సందర్శించ దలచినట్లుగా తమకు తెలియజేయలేదని కూడా ఆయన చెప్పారు.

22 ఎకరాలలో అత్యంత ఎత్తు ప్రదేశంలో ఉన్న 15 ఎకరాల దశలవారీగా అభివృద్ధి చేసి 4 బ్లాక్‌ల నిర్మించామని ఆయన చెప్పారు. ఎత్తుగా ఉన్న ఆ ప్రాంతాలలోనీటి వసతిలేనందువల్ల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఏడెకరాలలో రెండు బోర్ బావులు తవ్వి నీరు సరవరా చేస్తున్నామని ఆయన తెలిపాడు.

తర్వాత ఏడెకరాల భూమిలో మెస్‌ను నిర్మించడానికి పర్మిషన్ అడగగా రెండవ దశ పథకంగా బడ్జెట్‌మెంట్ చార్జీలను చెల్లించాలని కార్పొరేషన్ అడిగిందని ఆయన చెప్పారు.

మొదటిదశ నిర్మాణంలో బెడ్జెట్‌మెంట్ చార్జీలను వసూలు చేయలేదని, పూర్తిగా తమ స్వంత డబ్బుతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపాడు. అందువల్ల రెండవ దశ నిర్మాణం బెడ్జెట్‌మెంట్ చార్జీలను రద్దు చేయాలని స్టూడియో అవసరాలు వేరేరకంగా వున్నందువల్ల మొదటి దశ అభివృద్ధిలోనే అభివృద్ధి చేసుకుంటామని విజ్ఞప్తిచేశామని ఆయన చెప్పారు.

బంజారాహిల్స్ రోడ్డునెంబర్ 2 నుంచి తమ స్టూడియో వరకు స్వంత ఖర్చుతో రోడ్డును, సెప్టిక్‌టాంకులను నిర్మించుకున్నామని ఆయన తెలిపాడు.

ఈ విషయంలో శ్రీ రామారావుతో అసమ్మతి చెప్పగా అవధర్మ ప్రభుత్వం ఉన్నదువల్ల ఎన్నికల తర్వాత చూస్తామని చెప్పారని అన్నాడు. అయితే రెండున్నర నెలలకిందట భూమిని స్వాధీనం చేసుకుంటామని షోకాజ్ నోటీసు ఇవ్వగా సమాధానం పంపామని తెలిపాడు. చార్జీలను రద్దుచేయాలని తాము ఇచ్చిన నోటీసుకు అవునని కాని, కాదని కాని చెప్పకుండానే భూమిని స్వాధీనం చేసుకుందని చెప్పాడు.

ఏడెకరాల భూమిలో రాళ్ళను వగులగొట్టి దట్టాలు కాంపౌండ్ గోడ కట్టామని అదిపోగా అక్కడ 200 లారీల రాయి, బండెడు ఉందని కావాలనుకుంటే విలేఖరులువచ్చి చూడవచ్చునని ఆయనచెప్పాడు.

అమెరికాలో యూనివర్సల్ స్టూడియోను చూసిన తర్వాత అంగగొప్ప స్టూడియోను నిర్మించాలని రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చేయాలనే దృష్టితో భూమి కేటాయించాలని ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును తాము కోరామని ఆయన తెలిపాడు.

తాము ఎంచుకున్న ప్రాంతం ఆనాడు రాళ్ళురప్పలు, ఎగుడుదిగుడులతో నాహానాలను సైతం తోసుకొని వెళ్ళవలసిన పరిస్థితిలో ఉందని ఆయన చెప్పాడు.

జీవితమంతా, మనస్సును డబ్బును వెచ్చించి స్టూడియోను రూపొందించామని ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు

(2 వ పేజీ చూడుడు)

స్పేస్ షటిల్ యాత్రకు భట్, రాధాకృష్ణన్ ఎంపిక

బెంగుళూరు, నవంబరు 8: 1986లో అమెరికా స్పేస్ షటిల్‌లో అంతరిక్షం లోకి పంపడానికి ఇద్దరిని భారత వ్యోమపరిశోధనా సంస్థ (ఇస్రో) లో పనిచేస్తున్న శ్రీ నాగపాటి చిదంబర్ భట్‌ను, త్రివేంద్రంలోని విక్రమ సారాభాయ్ వ్యోమ కేంద్రానికి చెందిన శ్రీ ఏ. రాధాకృష్ణన్‌ను అధికారికంగా ఎంపిక చేశారు. వీరిద్దరూ [illegible] ఎంపిక చేసి అంతరిక్షంలోకి పంపుతారు.

వీరిద్దరూ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు. భారత వ్యోమగాములను "నాసా" పైద్యులు పరీక్షిస్తారని, వారికి అమెరికాలో శిక్షణ ఇవ్వబడుతుందని వ్యోమ సంఘాధ్యక్షుడు ప్రొఫెసర్ యు. ఆర్. రావు తెల్పారు.

మొత్తం 400 మందిలోనుండి ఈ ఇద్దరినీ ఎంపిక చేశారు. మొదట 400 మందిలో 16 మందిని ఎంపిక చేశారు. అవకాశాన్ని కలిగిస్తుంది.

అంతరిక్షంలో మనిషి ప్రవర్తన గురించి తెలుసుకోవడానికి ఇస్రో, నాసా అనేక సమిష్ట ప్రయోగాలను రూపొందించాయి.

[illegible] పేలోడ్ స్పేస్ షటిల్‌లో ఇస్రో ప్రయోగాలను పూర్తిచేయగలదని ఇస్రో తెలిపింది.

భారత పేలోడ్ సైంటిస్టు తరహా భారతీయ అహారాన్ని తీసుకుని వెళ్ళవచ్చును. అ అహారాన్ని అంతరిక్షంలో అతకకోవ్లో అమెరికన్లు కూడా భుజించవచ్చు.

ఇన్సాట్-1 సిరి ప్రయోగించే బాధ్యత ప్రధానంగా స్పేస్ షటిల్ నిర్వహించే బాధ్యతే అయినప్పటికీ ఉపగ్రహంలోని సాధనాలన్నీ సక్రమంగా పనిచేసేటట్లు చూడటానికి పేలోడ్ శాస్త్రజ్ఞులు సాయపడతారు. అందుకు తగిన శిక్షణ వారికి ఇస్తారు.

భూమికి, జీవకోటికి సంబంధించిన శాస్త్ర ప్రయోగాలు జరపడానికి భారత వ్యోమగాములకి ఈ షటిల్‌యాత్ర అరుదైన

బడిపిల్లలకు లైంగికవిజ్ఞాన తరగతులు

బడిపిల్లలకు లైంగిక విజ్ఞానం నేర్పాలేదా అనే జటిలమైన సమస్యపై న్యూఢిల్లీలో ఒక సదస్సు జరిగింది. లైంగిక విజ్ఞానం వ్యక్తిగతంగా పుట్టుకతోనే అలవడుతుంది. దాన్ని గురించి మాట్లాడటంకాని, ఉపన్యాసాలు ఇవ్వడంకాని భారతీయులు ఇష్టపడరు. అసలే భారతదేశంలో విరక్త రాస్కులకాలం ఎక్కువ. అందులో అజ్ఞానులు సగంపుంది. దీనికి తోడు పిల్లలకి, పెద్దలకి లైంగికతనే పదం వినగానే ఏహ్యభావం. తల్లిదండ్రులు పిల్లలనెదుట అసభ్యకరంగా ప్రవర్తిస్తారు. అశ్లీలపదజాలం ప్రయోగిస్తారు. అటువంటి వస్తువులు కాలాలు కాని, కథలు చెప్పేటప్పుడు గాని చేరనివ్వరు. అయితే ఇవ్వడుఅంతా అట్టబయలయింది. పాఠశాలల్లో విద్యార్థులు గుడువులో పాఠాలు చెబుతారు.

పూనాలో కుటుంబ సంక్షేమానికి చెందిన ఇద్దరు యువతులు మాట్లాడుతూ విద్యావేత్తలకు, తలిదండ్రులకు కొన్ని సందేహాలు ఉన్నాయని అంటూ ఇప్పుడు అవి నెమ్మదిగా వమనిపోతున్నాయని అన్నారు.

పిల్లలకు లైంగిక విజ్ఞానం బోధిస్తే జాగ్రత్త పడతారని కొందరి భావం. నైజీరియా ప్రతినిధి యువతీయువకులకు తెలియవలసిందేదాని కొన్ని దురభిప్రాయాలవల్ల సమాదానాన్ని అందజేయలేకపోతున్నామన్నారు.

సనాతన ధర్మపరాయణత్వమే పెద అవరోధంగా ఉందని బాంగ్లాదేశ్, దక్షిణ కొరియా ప్రతినిధులన్నారు.

మన దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లైంగిక విద్యాబోధన లేదని జపాను ప్రతినిధి అన్నారు.

ఇది ఒక పరాన్ని లెగే వ్యవహారం కాదు.

కర్ణాటకలో ఎన్నికల ఖర్చు రూ. 15 కె.జి.ల బంగారు స్వాధీనం

అమృతపర్, నవంబరు 8 గతరాత్రి దిబ్బిండ్ పరిహద్దుప్రాంతంలోని హావేరీ గ్రామంవద్ద ఉద్దరు భారతీయ స్మగ్లర్లనుండి రు 60 లక్షల విలువ చేసే 10 కె.జి.ల బంగారాన్ని పరిహద్దు భద్రతాదళంవారు స్వాధీనం చేసుకున్నారు.

పాకిస్తాన్‌నుండి బంగారంతో దొంగచాటుగా భారత్‌లో తిరిగి ప్రవేశించిన స్మగ్లర్లు సరిహద్దు భద్రతాదళం వారు సవాల్ చేయగానే వారిపై కాల్పులు జరిపారు. భద్రతాదళంవారు ఎదురుకాల్పులు జరిపారు. పోరాటం కొద్దిసేపు జరిగిన తరువాత ఇద్దరు స్మగ్లర్లను పట్టుకున్నారు. మూడవవాడు చీకటిలో తప్పించుకుపోయాడు.

ఆంధ్రపత్రిక
10-11-1985 ఆదివారం
అనుబంధం విశేషాలు
* దేవుడితో ఆడపిల్లకు పెళ్లి - ఆ తర్వాత ఆ అమ్మాయి ఊరి వారందరికీ మరదలే - ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ఇప్పటికీ ఉన్న సనాతన ఆచారంపై సచిత్రవ్యాసం.
* సోమేశ్వరస్వామి వెలిసిన సోమారామం.
* 3-డి చిత్రం నిర్మాణం ఒక మహాయజ్ఞం. - మీ అభిమాన నిర్మాత అనుభవం.
* బంతులు పిల్లల్ని కంటాయా - ఆర్యల్ మాయావినోదం.
* వేమన మానవతా వాదం.
* తెలుగు నృత్యాలపై సచిత్ర వ్యాసం.
* పాఠకులతో "మహారాజు" మురిపాల ముచ్చట్లు.

భారత్-రష్యా స్నేహం: రాష్ట్రపతి ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 8:
శాంతియుత సహజీవనానికి భారత-సోవియట్ సంబంధాలు పేర్కొన్న దగిన ఉదాహరణ అని రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ అన్నారు.

అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవం 68 వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యాలయాన్ని శ్రీ గొర్బచెవ్‌కు ఒక సందేశం పంపుతూ ఇరు దేశాల మధ్య స్నేహం ప్రపంచ శాంతి, సుస్థిరతలకు ఎంతో దోహదం చేసినట్లు శ్రీ జైల్‌సింగ్ చెప్పారు.

దొంగతనం కేసు పెట్టినందుకు యువకుడి ఆత్మహత్య

బద్వేలు, నవంబరు 8
గతంలో ఆర్మీపై కంటక్టరుగా పనిచేయని సరసన్నపల్లె గ్రామస్థుడు ఓబయ్య తనమీద దొంగతనం నేరం మోపినందుకు అవమానంతో విషంతాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్.ఐ. శ్రీ ఎం. పుల్లారెడ్డి చెప్పారు. శవాన్ని పోస్టుమార్టంకోసం యిక్కడి ఆస్పత్రికి తరలించి పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

సరసన్నపేట. హరిజనవాడలో ఒక గృహిణిపై అత్యాచారం జరగడం వుండటం వల్ల ఓబయ్య మీద కక్షతో దొంగతనం కేసు పెట్టారని తెలిసింది. (కం)

సామూహిక వ్రతాలు

అనంతపురం, నవంబరు 8
ఉరవకొండ శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితివారు ఉరవకొండ బాలసాయి మందిరంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి బాబా రథోత్సవం జరిపారు. సుబ్రమణ్యేశ్వరస్వామి గుడిలో విహరంగపల్లి జరిగింది. డిగ్రీ కాలేజి తెలుగు లెక్చరరు శ్రీ బి. స్. రామమూర్తి అధ్యక్షత వహించారు.

ఎన్నూరు వద్ద 'అద్భుత ప్రపంచం'

న్యూఢిల్లీ, నవంబరు 8:
పిల్లలకు, టూరిస్టులకు వినోదం ఇవ్వగల "అద్భుత ప్రపంచం" (వండర్ వర్ల్డ్) నిర్మాణం పూర్తి కావస్తుంది. మద్రాసుకు ఉత్తరంగా ఎన్నూరు వద్ద 100 కోట్ల ఖర్చుతో వేయి ఎకరాలలో ఇది నిర్మాణ మవుతున్నది. ఇది ప్రపంచపటం రంగం ప్రాజెక్టు. శ్రీ వి. జి. సంతోషం బిలియనీర్లకు దీని విశేషాలు తెలుపుతూ ప్రవేశమార్గ తోరణాలు ప్రకృతి శోభకు గుర్తుగా చెట్లు, పచ్చిక మైదానం మొదలయినవి తయారవుతున్నాయని ఇది వచ్చే ఏడాది మార్చిలో ప్రజలకు తెలియడానికి వీలుగా ప్రారంభోత్సవం జరుగుతుందని, రకరకాల వినోద కాలక్షేపాలుంటాయని చెప్పాడు. భారత్ పుష్టివంతమయిన పాంస్కృతిక వారసత్వం. సాంకేతిక అభ్యుదయితత దీని ప్రత్యేకతలుగా గమనించవచ్చు నన్నాడు.

పోరు మామిళ్లలో భారీ వర్షాలు

బద్వేలు, నవంబరు 8
పోరుమామిళ్ళ సమితిలో ఈ నెల నాలుగు, అయిదు తేదీలలో మంచివర్షాలు కురిశాయి. నాలుగో తేదీన 28. ఐదో తేదీన 48 మిల్లీలీటర్ల వర్షం కురిసినట్టు సమాచారం అందింది.

ఈ వర్షం రాగి, జొన్న పైర్లకు మేలు కలుగజేయడానికి అనువైందని రైతులు భావిస్తున్నారు. ఎండిపోతున్న పరిస్థితి గుడ్డిలో మెల్లగా తెప్పరిల్లాయి. పప్పుశనగ మీద క్రిమి సంహారక మందులు పరవరా చేయగలమని, అందుకోసం అధనంగా పిడుగు మందులయ్యాయని వ్యవసాయాధికారి ఒకరు చెప్పారు. (వి)

గని కార్మికులకు సంక్షేమ పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 8
ఆంధ్రప్రదేశ్ అభ్రకం గనుల కార్మిక సంక్షేమనిధి పథకాల పరంగా రూ. 60 లక్షల బడ్జెట్టుతో అభ్రకంగనుల కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయడానికి నిర్ణయించింది.

అభ్రకం గనుల కార్మికుల ప్రయోజనం కొరకు 1985-86 సవత్సరం నవలించిన అంచనాలను, 1986-87 సంవత్సరం బడ్జెట్టు అంచనాలను ఆమోదించారని కార్మికశాఖామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 17 అభ్రకం గనులు ఉన్నాయి. వాటిల్లో దాదాపు 1880 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అభ్రకం గనుల కార్మికుల సంక్షేమ నిధి పథకం అమలుపరులను, విద్యాసంస్థలను పడపడం, ఇళ్ళ నిర్మాణం, నీటి పరవరా పథకాలను అమలు చేయడంతోపాటు కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్పులు, మధ్యాహ్న భోజనం పరవరా చేయడం నిర్వహిస్తుంది.

భోపాల్ విషవాయుదుర్ఘటన ఐచ్ఛికంగా సృష్టించిందే

లండన్, నవంబర్ 8:
గత ఏడాది డిశంబరులో భోపాల్‌లోని యూనియన్ కార్బయిడ్ ఫాక్టరీ నుంచి విషవాయువు లీకయి వేల మంది బలిపోయారు. ఈ లీకేజీ కాకతాళవిధి చేసిందేనని యూనియన్ కార్బయిడ్ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

అమెరికాకు చెందిన బహుళ జాతీయ సంస్థ "యూనియన్ కార్బయిడ్"లో అరోగ్యం వాతావరణ పరిరక్షణ వ్యవహారాల ఇన్ చార్జి, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జాన్సన్ బ్రౌనింగ్ ఒక అంతర్జాతీయ మహాసభలో ఈ ప్రకటన చేశాడు.

అంతర్జాతీయ రసాయనిక పరిశ్రమపై భోపాల్ సంఘటన ప్రభావం గురించి ఈ అంతర్జాతీయ మహాసభ సర్వించింది. "భోపాల్ ప్రమాదానికి ఇతర కారణాలు లేవని దాదాపు మేము నిర్ధారణకి వచ్చాము ఇది కాకతాళి చేసిందే" అని శ్రీ జాన్సన్ బ్రౌనింగ్ సభలో చెప్పాడు.

భోపాల్ కార్బయిడ్ ఫాక్టరీలో విద్రోహ చర్య జరిగి వుండవచ్చునని పంస్థ అధ్యక్షుడు శ్రీ వారెన్ అండర్సన్ జూలైలో నే మాటాడాడు.

భోపాల్ ఫాక్టరీలో ప్రమాదానికి అరు నెలల ముందు మంచే భద్రతా నిబంధనలు అమలు జరగడంలేదు. ఎవరో గాస్ స్టోరేజి టాంకు లోకి దాదాపు 200 గాలన్ల నీరు పడడంవల్ల రసాయనిక చర్య జరిగి "ఎమిక్స్" గాస్ లీకయిందని కంపెనీ సైంటిస్టులు నిర్ధారించారు. నిబంధనలకు వ్యతిరేకంగా పరగగా జరిగిన సంఘటనలకు కారణ మేమిటో అంతుపట్టలేదని శ్రీ బ్రౌనింగ్ చెప్పాడు.

భారతీయ రసాయనిక ఇంజనీరు శ్రీ ఓ. పి. జరవందా కూడా తన వద్దిలో ప్రసంగించాడు. ప్రపంచ వ్యాప్తంగా రసాయనిక కర్మాగారాల్లో దాదాపు ప్రతి రోజు "దిన్నైజు భోపాల్‌లు" జరుగుతూనే వున్నాయని ఆయన అన్నాడు.

ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన ఫాక్టరీలలో రసాయనాల ఉత్పత్తి ఆపుతున్నాయని, అందులో కేవలం 1200 కర్మాగారాల్లో మాత్రమే భద్రతా నిబంధనలు అమల్లో వున్నాయని శ్రీ జరవందా చెప్పాడు. రసాయనాల ప్రభావం తెలుసుకోవడానికి మనుషులు, పరిసరాలను ఇంకువుల్లాగా పరిశోధనల్లో వినియోగించుకుంటున్నారని ఆయన అన్నాడు.

అక్రమాలకు పాల్పడిన 27 మంది వ్యాపారుల అరెస్టు: సరుకులు స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 8
పెక్కు అవినీతి కార్యకలాపాలకూ, అక్రమ వర్తకులకు పాల్పడిన 27గురు వ్యాపారస్థులను పౌరసరఫరాల విభాగం అరెస్టుచేసి మరాడు. 13 లక్షల పైచిలుకు విలువచేసే నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసికొంది.

అదిలాబాద్, విజయవగరం జిల్లాలలో దొంగదాటుగా మూడులారీలద్వారా రవాణా చేస్తున్న 812 వస్త్రబస్తాలను వినూవిధాగం స్వాధీనం చేసుకున్నదని డి.ఐ.జి శ్రీ ఎమ్. దని అయన చెప్పారు.

అప్పారావు తెలిపారు. నిజామాబాదు, నెల్లూరు జిల్లాల్లో రైళ్ళలో అక్రమ్గా తరలిస్తున్న ఆహారధాన్యాలను కూడా తాము స్వాధీనం చేసుకున్నట్లు శ్రీ రావు తెలిపారు.

ఖమ్మంజిల్లాలో ఒక ప్రభుత్వ నిర్మాణానికి ఉపయోగిస్తున్న సిమెంటులో 96బస్తాలను ట్రాక్టరు ద్వారా నల్లగొండకు తరలించే ప్రయత్నం తమ సిబ్బంది పట్టివేసిందని అయన తెలిపారు.

హైదరాబాదులోని ఒక వ్యక్తి సిమెంటులో దాచిపెడిన కత్తి చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టుచేసి కేసు రిజిస్టర్ చేసినట్లు ఆయన పేర్కొన్నాడు.

సిక్కు నేరస్థుల అప్పగింతకు వీలుగా కెనడా ఉత్తర్వు

ఆటావా, నవంబరు 8:
ఎక్స్‌ట్రాడిషన్ చట్టాన్ని సవరిస్తూ కెనడా ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఇక నుంచి ఈ చట్టం భారత్‌కు కూడా వర్తిస్తుంది. ఉగ్రవాద చేతల ఎగుమతులు పెరుగు వరడానికి అవిరంగా సిక్కు తీవ్రవాదులు ప్రమాదకరం ఎదుర్కొనడానికి ఇది వీలు కలిగిస్తుంది. ఈ ఉత్తర్వు ఎక్స్‌ట్రాడిషన్ పథకంతో సమానమయినది గాకపోయినా క్రొత్త నిబంధనల ప్రకారం భారత్‌లో నేరాలు చేసి కెనడాలో దాగి వున్న వారిని పట్టుగుండడానికి కోరే హక్కు భారత్‌కు కల్పించబడుతున్నది. అక్కడ ఉన్న ఈ ఉత్తర్వు అమలులోకి వచ్చినట్లు భావించబడుతుంది.

కెనడాలోవున్న సిక్కులు చాలా మంది తీవ్రవాదులకు అండగా వున్నారన్న భావం భారత ప్రభుత్వానికి కలగడమే కల్పించింది. అందుకే ఎక్స్‌ట్రాడిషన్ ఒప్పందం గురించి చర్చ జరిగింది. కామన్వెల్త్ అధినేతల సమావేశంలో శ్రీ రాజీవ్ గాంధీ కెనడా ప్రధాని శ్రీ ముల్రోనీతో ఈ విషయం ప్రస్తావించారు.

కెనడా సిక్కులను ఒప్పగించాలని భారత ప్రభుత్వం కోరేక్షంలో ఈ వ్యవహారం కెనడియన్ సుప్రీంకోర్టు పరకు తీసుకెళ్ళగలమని సిక్కు సంఘాల ప్రతినిధి చెప్పాడు.

ప్రజిన్ కూడా ఇలాగే తీవ్రవాదు లను భారత్‌కు పంపివేయడానికి తగు ఏర్పాట్లు గావిస్తామని హామీనిచ్చింది.

ఎయిర్ ఇండియా విమాన పతనం సందర్భంగా కెనడా పోలీసులు ఇద్దరు సిక్కులపై అభియోగమోపింది. కాని వారు చేసిన నేరాలేమిటో పేర్కొనలేదు. ఆ వివరాలు కోర్టులో తప్ప ముందుగా చెప్పబోమని పోలీసులు తెలిపింది. టోరోంటో విమానాశ్రయంవద్ద ప్రేలుడుకు సిద్ధతో సంబంధం వున్నట్లు అభియోగ జరుగవచ్చునని మాదించారు.

వాంకోవర్ ప్రాంతంలో పెక్కు ఇండ్లపై 7 వ తేదీ రాత్రి పోలీసులు దాడులు చేశారు. సిక్కు గురుద్వారంలో కూడా సోదాలు జరిపారు. ఆ ఇద్దరు సిక్కులు తర్విందర్‌సింగ్ పర్మార్, ఇంద్రజిత్‌సింగ్ రెయాత్.

విమాన పతనానికి, టోకియోలోని బాగేజీ విమానాశ్రయంలో బాంబు ప్రేలి ఇద్దరు మరణించడానికి కారకులయిన సభ్యులని రాయల్ కెనెడియన్ మౌంటెడ్ పోలీసులు అరెస్టు చేసారు.

ఖలిస్తాన్ అనుకూల సిక్కు తీవ్రవాదులపై జరిపిన దాడులలో ఈ అరెస్టులు జరిగాయి. బ్రిటిష్ కొలంబియా లోని సర్రే లో ఒకరిని, రెండవవారిని వాంకోవర్ బలంగా లోని డంకన్‌లోను అరెస్టు చేశారు.

కనిష్క పతనం, టోరోంటో విమానాశ్రయంలో ప్రేలుడుపై దర్యాప్తు సందర్భంగా తీవ్రవాదులపై ఈ చర్య అవసరమైంది. అయితే వారిపై ఇంకా ఆరోపణలేవీ దాఖలు కాలేదు.

మరొకరిని కూడా అరెస్టు చేసినట్లు వాంకోవర్ రాష్ట్రంనుంచి వెలువడే ఒక పత్రిక తెలియచేసింది. అతని పేరు తర్విందర్‌సింగ్ పార్మార్, భారత్‌లో ఇప్పటికే పోలీసుల అదికారుల హత్య సందర్భంగా ఇతనికోసం గాలిస్తున్నారు. అయితే తగినంత సాక్ష్యం లేకపోవడం అతనిని భారత్‌కు అప్పగించడానికి కెనడా నిరాకరించింది.

హరిజయ్‌సింగ్ జోహార్ అనే మరో సిక్కును కూడా వారు విచారించారు.

కనిష్క విమానం కూల్చిన నల్గురి అరెస్టు

వాంకోవర్ (కెనడా) నవంబరు 8:
ఎయిర్ ఇండియా కారి జంటో జెట్ విమానం కనిష్క కూలిపోవడానికి కారకులయిన నల్గురిని రాయల్ కెనెడియన్ మౌంటెడ్ పోలీసులు అరెస్టు చేసారు.

సంజీవ్‌కుమార్‌కు దహన సంస్కారం

బొంబాయి, నవంబరు 8:
చలనచిత్ర నటుడు శ్రీ సంజీవ్ కుమార్ భౌతికకాయానికి బాంద్రాలో స్మశాన వాటికలో వేదోక్తంగా దహన సంస్కారం జరిగింది.

సునీల్‌దత్, అమితాబ్‌బచ్చన్, మనోజ్ కుమార్, రణధీర్‌కపూర్, బి నోడ్ ఖన్నా, శత్రుఘ్నసిన్హా, జితేంద్ర, సనీష్, మిథున్‌చక్రవర్తి, ప్రేమ్‌చోప్రా, యశ్ చోప్రా, ఎఫ్.సి. మెహ్రా, ప్రకాశ్ మెహ్రా చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో అయన మేనల్లుడు ఉదయజరివాలా (14) చితికి నిప్పంటించాడు.

అయన శరీరాన్ని స్మశానానికి తీసుకు వచ్చినప్పుడు అయన పనిహిత సహచరులు గొల్లున ఏడ్చారు.

శ్రీ సంజీవ్‌కుమార్‌ను కడసారి చూడటానికి నాలుగుకిలోమీటర్ల పొడవునా అభిమానులు వారులు తీర్చి నిలిచారు. అయన భౌతికకాయం వుంచిన ట్రక్కుపై పూలు గుడగుమ అమర్చారు. అభిమానులు అయన దేహంపై పూలవాన కురిపించారు. ఆ ట్రక్కులో అమితాబ్‌బచ్చన్ పక్కన రణధీర్ వున్నారు. ముందు వ్యాన్లలో సునీల్‌దత్ వున్నారు. స్మశానం బయట అభిమానులను అదుపు చేయడం పోలీసులకు కష్టతరమయింది.

"మర్డ్" చిత్రం ప్రీమియరుషో సందర్భంలో మాట్లాడుతూ శ్రీ అమితాబ్‌బచ్చన్ శ్రీ సంజీవ్‌కుమార్ మరణంవల్ల కలిగిన లోటు పూరించరానిదని అన్నారు. శ్రీ సంజీవ్ సన్నిహితులకు యీ కూడ్యాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ప్రేక్షకులు రెండునిముషాలపాటు మౌనం పాటించారు.

దేశరక్షణకు బర్నాలా ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, నవంబరు 8
దేశ భద్రతకు, సమగ్రతకు భంగం కలిగించే శక్తులకు అడ్డుకట్టగా తమ రాష్ట్రం నిలుస్తుందని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బర్నాలా ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞతో జాతీయాభివృద్ధి మండలిలో తన ప్రసంగాన్ని ముగించగానే అధ్యక్ష స్థానంలో వున్న ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ లేచివచ్చి అయనతో కరచాలనం చేశారు. సభ్యులందరూ ఆయన సుబహాదా ప్రశంసించారు.

"దేశంలోని ప్రముఖ ప్రజాప్రతినిధులు సమావేశమైన యీ స్థలంలో నా రాష్ట్రం, నా ప్రజల ప్రతినిధిగా మేము ఎల్లప్పుడూ మీతోనే వుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాను. మహోన్నతమైన యీ దేశ భవిష్యత్తుకు విడిగా మాకు ఏ విధ్వత్తులేదు. మా విధాయాలు, సంక్షేమం దేశపు యొక్క క్షేమానికి వనరులుగానే వుంటాయి. దేశభద్రతకు, సమగ్రతకు ముప్పు తెచ్చే శక్తులకు మేము దాటరాని అడ్డుకట్టగా నిలబడతామని శ్రీ బర్నాలా అన్నారు.

తమ రాష్ట్రం తక్షణం నుండి అయిన పడటానికి ప్రధాని ఎన్నో చర్యలు తీసుకున్నారని ఆ బాధ్యతకు తగిన ప్రాతిపదికం చూపగలమని ఆయన చెప్పాడు. "మాకు అవసరమైనప్పుడు మీ సాయం తీసుకుంటాము, సహకారాల కోసం మీ దగ్గరకు వస్తాము. మా సరంగా దేశం, రాష్ట్రప్రజలు గర్వించే విధంగా సూత్రపంజాబ్ నిర్మాణంలో లోటు చేయము. సమస్యల్ని పాడుచేయడానికి అనేకమంది, విద్రోహులు పుట్టుకొస్తూనే వున్నారు" అని శ్రీ బర్నాలా అన్నారు.

బొగాటాలో దాడులు: 100 మంది మృతి

బొగాటా, నవంబరు 8
కొలంబియా మనీలోట్ట ఛీఫ్‌జస్టిస్ బాహుపక్ష తిరుగుబాటుదార్లు నాయకులతో సహా పందమంది భద్రతాధికారులు జరిపిన దాడిలో మరణించారు. గెరిల్లాలు బొగాటా న్యాయస్థానాన్ని 2గంటలపేపు స్వాధీనంలో వుంచుకున్న అనంతరం భద్రతా దళాలు టాంకులతో దాడిచేసి భవనాన్ని నాశనం చేశాయి.

శ్రీ అల్వారో వేలెజ్ 60మంది ఇతరులు వున్నప్పటికీ ఈ దాడిలో కొలంబియా నాయకుడు శ్రీ ఏంథ్రిస్ అల్వరేక్స్ కూడా మరణించారు.

కదిరి బంద్

కదిరి, నవంబర్ 8
విద్యార్థుల సమస్యలపట్ల ప్రభుత్వం కనబరుస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు విద్యాసంస్థలు ఇచ్చిన పిలుపు మేరకు కదిరి బంద్ సంపూర్ణంగా విజయ వంతమైనది.

కదిరి ప్రాంతాల్లోని విద్యార్థులకు అన్నిరకాల రాయితీలు రద్దు చేయాలని, దుంపాస్తు చేసిన కారణంగా హాస్టల్ కార్యక్రమం కల్పించాలని, స్కాలర్ షిప్పులు మంజూరు చేయాలని కోరుతూ విద్యార్థులు ఈ రోజు ఎట్టలలో ఊరేగింపు జరిపారు. బంద్ సందర్భంగా పట్టణంలో ఎలాటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

30 మందికిగాయాలు

బొంబాయి, నవంబరు 8:
పర్షణలో రెండు వర్గాల వారు "తలాక్ ముక్తి మోర్చా"కు నిరసనగా రాళ్ళు దువ్వడం ప్రారంభించి పన్నుడు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మంది గాయపడ్డారు.

కాలేజి ప్రిన్సిపాల్‌లకు అడ్మినిస్ట్రే బాధ్యతల తగ్గింపు: విద్యామంత్రి వెం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 8:
వెయ్యి మంది కన్నా హెచ్చు విద్యార్థులు చదివే డిగ్రీ కాలేజీలలో ప్రిన్సిపాళ్ళకు పరిపాలనా పరంగాదైన భారాన్ని తగ్గించేందుకు అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్లను నియమించినట్లు విద్యాశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్ళ ప్రాంతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమనాయుడు పైవిధయాన్ని చెప్పారు. విద్యార్థులని పెంపొందించేందుకు ప్రిన్సిపాళ్ళు తమ దృష్టిని కేంద్రీకరించటానికే అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ నియామకం జరిగిందని అయన అన్నారు.

ప్రిన్సిపాల్ ఒక వ్యాయమూర్తిగా, తత్వవేత్తగా, మంచి ఉపాధ్యాయుడుగా పెంచుతామని, ప్రస్తుతం రాష్ట్రంలో జూనియర్ కళాశాలల, 347 కాలేజీలు వున్నాయని చెప్పారు.

వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్, డిగ్రీ స్థాయిలో ఒపెన్ కాలేజీలను ప్రారంభిస్తున్న ప్రకటించారు.

కళాశాలల్లో రిజర్వ్ కాకాడానికి ప్రిన్సిపాళ్ళు కృషి సమావేశానికి అధ్యక్షత వహించిన శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ అన్నారు.

తొలుత హయ్యర్ డైరెక్టర్ శ్రీ జి. గోపాలకృష్ణం పలుకగా, విదేశ హయ్యర్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ శ్రీ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

నిజామాబాద్‌లో తాగుబోతు స్వైరవిహారం: ఆస్పత్రి స్టాఫ్‌పై దా

నిజామాబాద్, నవంబరు 8
హైదరాబాద్ రోడ్డులో ఉన్న రెండు దుకాణాల హోటల్ కలిలో రవ తేదీ రాత్రి రవన్ అనే వ్యక్తి చిత్తుగా తాగి బిల్లుచెల్లించకపోగా బార్‌లోని ఇద్దరు బెరర్లతో కొట్టడంతో విధిలేని పరిస్థితిలో యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవన్ పారిపోయాడు. అతని మోటారు సైకిలును స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కి తీసుకువెళ్ళారు. అగ్రహంచెందిన రవన్ అర్ధరాత్రి 12 గంటలకు తల్వార్ అనే కత్తితో వచ్చి, మూర్తి, అక్బర్ అనే వ్యక్తులను గాయపరిచాడు. రమేష్ రెడ్డి అనే వ్యక్తిని పొడవటానికి వెదుకు ఉండగా అత్మరక్షణార్థం అయన 4 పొడ్లు కాల్చాలు జరిపారు. పొత్తికడుపులో గాయాలు తగిలిన రవన్‌ను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అతనిని వెంటనే పరీక్షచేసి తగిన వైద్య సదుపాయం అందజేయలేదని రవన్ బంధువులతోనం పట్టలేక దాడి కృష్ణమోహన్‌ను, మరోస్టాఫ్ పట్టును కొట్టగా ఆస్పత్రి సిబ్బంది నిరసనకు దిగారు.

అంతా సమ్మె చేశారు. మౌనంగా ఊరేగింపు జరిపి కలక్టరుకు ఎస్.సి.కి మెమొరాండం సమర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంటు హామీ ఇచ్చేంతవరకు వారు ఓటింగంతవరకు విధులకు హాజరుకాలేదు. రవన్ పరిస్థితి గురించి ఆంధ్రపత్రిక విలేకరి మూపరింటెండెంటు డా॥ బి.ఎస్. యాదవ్‌ను కలుసుకోగా అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, పొత్తికడుపు నుండి ఒక తూటాను తొలగించామని బుల్లెట్లతో పొత్తికడుపు రంధ్రాలుపడి రక్తంతో నిండి ఉందని చెప్పాడు. మరో తూటా దొరకలేదని చెప్పాడు. ముందు జాగ్రత్త దృష్టిగా పట్టణమంతా కట్టుదిట్టంగా బందోబస్తు చేసినట్లు డిప్యూటీ ఎస్.పి. శ్రీ మోహన్‌రావు చెప్పాడు. ఆస్పత్రి చుట్టూ కూడా గట్టి బందోబస్తు జరిగింది.

రౌడీగా ముద్రపడ్డ రవన్, అతని సోదరుల వంద ప్రవేశారి ఆస్పత్రి సిబ్బందికి ఇబ్బందులు ఎదురౌతున్నాయని సిబ్బంది కార్యాలయక సమితి కన్వీనర్ డా. ఉమారావు తెలిపారు. వారి పులపై. వారిపై గట్టి దృష్టిసారించి తాము విధులకు హాజరు కాని సూపరింటెండెంటు హామీ ఇచ్చినా దృష్ట్యా పనిలో చేరుతున్నామని సిబ్బంది తెలిపారు. దౌర్జన్యంచేసిన వారిని శిక్షించాలని, లేని పక్షంలో సమ్మె చేస్తామని డా. మాధవరావు హెచ్చరించారు. విధారణ పూర్తి అయ్యే వరకు బార్ మూసి ఉంచవలసిందని పోలీసులు బార్ మేనేజ్‌మెంటుకు తెలిపారు. బార్‌లో అర్కెస్ట్రా కూడా ఇటీవలే ప్రారంభించారు.

భూసార పరిరక్షణకు చెక్‌డాంలు

ఆదోని, నవంబర్ 8:
కర్నూలు జిల్లా ఆదోని, ఆలూరు, పత్తికొండ, కోవెలకుంట్ల, ఎమ్మిగనూరు మండలాల్లో భూసార పరిరక్షణకు తర్వాత తీసుకుంటున్న చర్యలు ఉద్యమంగా తరగుగా అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలకు నిలయాలు.

పత్తికొండ, దోన్ తాలూకాలలో ఎర్ర నేలలు ఎక్కువగా వున్నాయి. ఈ నేలలు తమనైనవి కావు. గుట్టలు, రాళ్లు వుండటం వల్ల వాటి ప్రదేశం జాస్తి. భూములు వాలుగా వుండటం వల్ల లోతుకి వీరించే అవకాశాలేవు. వర్షపు నీటి ధారలు కొట్టుకు పోతున్నప్పుడు భూమిపై పొరలలోని సారమంతా తీసుకు పోయి ఆ నేలలు కాంక్రీటుగా విస్తారమవుతున్నాయి. వాటిలో నీటి మట్టం క్రమంగా తగ్గుతుంది.

పారదర్శకమైన భూమిపై పొర వర్షపు నీటి కోతకు కొట్టుకుపోకుండా యిక్కడి రైతులు చర్యలు తీసుకుంటున్నారు. ఏ ఉపాధి ప్రదేశాలలో అడ్డంగా కట్టలు, చెక్ డ్యాములు నిర్మిస్తున్నారు. కొండవాలు ప్రాంతాలు నీటి నిల్వపు నీటి ప్రవాహాలు ఏకధాటి భూములలోకి జారకుండా నిరోధిస్తున్నారు.

దోన్ తాలూకా పోతు దొడ్డి, పల్లవల్లి భూమంతు రాయని పల్లి, హ్యాసలం ప్రాంతాలలో మొట్టమొదటి ఈ పద్ధతాన్ని అమలు చేశారు. పత్తికొండ తాలూకా చెన్నంపల్లి, శ్రీకాకుళపురం, ఆలూరు తాలూకా హుళ్తి బెళగల్లు, ఎమ్మిగనూరు తాలూకా దేవనకొట్ట, కోడేకల్లు. ఆదోని తాలూకా అరేకల్లు, నెట్టేకల్లు గ్రామాలలో ఈ ఏడాది ఈ పద్ధతాన్ని అమలు చేస్తారు.

దోన్ తాలూకా పోతుదొడ్డి, హ్యాసలి హామంతరాయపల్లి, పల్లవల్లి గ్రామాలలో 1983-84 లో 50 వదరవు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏడు లక్షల 80 వేల రూపాయల వ్యయంతో చెక్ డాంలు నిర్మించారు. కొత్త నేద్యపు బావుల తవ్వకానికి కూడా ప్రతిపాదనలు పంపారు.

ఏడు తాలూకా భూములకు అడ్డంగా 1984.85 లో 1918 హెక్టార్ల లో చెక్ డాంలు నిర్మించారు. ఇందుకోసం పది లక్షల 50 వేల పెట్టారు. తాలూకవుల కోసం 1985-86 లో మూడు లక్షల 75 వేల రూపాయలు ఖర్చు చేశారు. చెక్ డాంలు 61 నిర్మించారు. వీటికి రెండు లక్షల రూపాయలు వెచ్చించారు. (కం)

కార్ బాంబు ప్రేలి ముగ్గురికి గాయాలు

బెహరాన్, నవంబర్ 1:
ఇక్కడి కాకు దాంబు ప్రేలి ముగ్గురు గాయపడ్డారు. ఆ ప్రాంతంలోని చాలా కార్లు దెబ్బతిన్నాయి.

7ఎకరాలకోసం రాజకీయాల్లో చేరను

(1వ పేజీ తరువాయి)
65లక్షలవస్తుందనిచెప్పింది." పేరుతిప్పేళ్ళలో చిత్రించేక్ పోతే స్టూడియో ఈ పాటికి మూతపడి ఉండేదని అయన వివరించాడు. అయినకు తెలియకుండా ఉండడానికి వీలు లేదని చెప్పాడు. శ్రీ రామారావు ఢిల్లీ నుంచి రాగానే అధికారులు ఏదో చేశారు. కాకు ఏ విషయం తెలియదు అనే అనే అవకాశం వుండవచ్చు కదా అని అయన అన్నాడు. అయితే ఈ విషయంలో శ్రీ రామారావును సమంతం కాదు కలవమని అయన విరిస్తే వెళతానని అయన చెప్పాడు.

విగరంలోని కొన్ని స్టూడియోలువిస్తీర్ణ కార్యక్రమాలకు కాక వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తుండగా మీ స్టూడియోపై ఇబ్బందులు ఇస్తే తీసుకోవటం చిత్రకరణగా భావించడంలేదని అ విషయాలు సమర్పిస్తే తెలియవని. తన కు వచ్చిన సంబంధించినంత వరకు మాత్రమే కాదు తన్నుచేయ వేయడం చెప్పవలసినన్నామని అయన చెప్పాడు.

అన్నపూర్ణ స్టూడియో అధినేతగా కాక చిత్ర పరిశ్రమ ప్రముఖుడిగా ప్రభుత్వ తర్వ చిత్ర పరిశ్రమకు దోహదం చేస్తుంటా చేశా అనే విషయంపై వ్యాఖ్యానించాలని కోరగా తాను ఏమీ మాట్లాడనని చెప్పాడు. తన విషయం పూర్తిగా వ్యక్తిగతమైనదని దానిని పుర వ్యక్తీకరించుకోవి ఎటువంటి వ్యాఖ్యాన చేయనని తెలిపాడు. తన స్టూడియోలోని ఏడెకరాల భూమిలో కలవ వ్యాపారం చేస్తున్నారనేది కూడా పూర్తిగా అబద్ధమని అయిన స్పష్టం చేశాడు.

రాజకీయాల్లో చేరను

ఏడెకరాల భూమి కోసం రాజకీయాల్లో చేరేంత అత్యవసరం నాకు కాదని శ్రీ నాగేశ్వరరావు ఓటిపుడులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాజకీయాల్లో చేరే ఉద్దేశం లేదు. లేదు అని అయన అంటూ నా నోట్ బుకాలకు అలి అలుకో, కేకరోశే పిల్లని మూలకు నేనేకొడితే అది తిరిగినదే ఇంటి నరి స్థితి కనుక దాచుకొస్తే తప్ప నేను ప్రజాకంగా జీవితం గడపవలసుకొన్నాను అని అయన చెప్పాడు.

శ్రీ రామారావు మీకు స్నేహితుడనుకున్నాడు. మరి ఇటువంటి సమస్యలకు జరిగిందని అనుకుంటున్నారు అని అడుగగా ఈ విషయంలో అనుమానాలు ఉండడం వ్యాయమే అయినప్పటికీ తనకు ఏ కారణం కనిపించడం లేదని అయన చెప్పాడు.

శ్రీ రామారావుకు విషయాలు తెలియకుండానే ఇలా జరిగిందనుకుంటున్నారా అని అనగా రాష్ట్రంలో సింగిల్ విండో స్థానంలో ఉన్న వ్యక్తి అయినందు వల్ల తప్పనిసరి అయినదని అయన చెప్పాడు.

30 వవ క్ష వార్షిక సమావేశం

హైదరాబాద్, నవంబరు 8:
రాష్ట్రస్థాయి వక్ష రెండవ వార్షిక సమావేశం ఈనెల 80 వ తేదీన జరుగుతుందని వక్ష కాన్ఫరెన్స్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ వేడు తెలిపారు.

2 వేల మంది ప్రతినిధులు సమావేశానికి హాజరవుతారని, రాష్ట్ర వక్షమంత్రి శ్రీ

అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోరిన "కె.జె.బి. ఏజెంటు" స్వదేశానికి పయనం

వాషింగ్టన్, నవంబరు 8:

అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోరినట్లు చెప్పబడిన సోవియట్ ఉన్నతాధికారి శ్రీ విటలీ యుర్‌చెంకో బుధవారం నాడు స్వదేశం బలవంతాన వెళ్ళాడు.

సోవియట్ గూఢచారి సంస్థ కె.జి.బి. శ్రీ యుర్‌చెంకో ఉన్నత అధికారి అని అమెరికా అధికారులు చెప్పారు. అయితే తాను పట్టదొక్కాధికారినని అమెరికాగూఢచారి శాఖ ఏజెంట్లు తనను ఎత్తుకుపోయి, మత్తుమందులిచ్చి బందించారని సోమవారం నాడు ఆయన ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయంలో పత్రికా గోష్ఠిలో చెప్పాడు.

శ్రీ యుర్‌చెంకోను పెద్దబండోబస్తుతో సోవియట్ అధికారులు విమానం వరకు తీసుకు వెళ్ళి ఎక్కించారు. స్వదేశం వెళుతున్నందుకు సంతోషంగా వుందా అని విలేఖరులు ప్రశ్నించగా, ఆయన నవ్వుతూ చేయి వూపారు కాని సమాధానం ఇవ్వలేదు. శ్రీ యుర్‌చెంకో ప్రత్యేక రష్యన్ విమానంలో స్వదేశం బయల్దేరి వెళ్ళాడు.

శ్రీ యుర్‌చెంకో ఉత్తర అమెరికా అంతటికి కె.జి.బి. కార్యకలాపాలను అధినేత అని అమెరికా అధికారులు చెప్పుకున్నారు. జూలైలో తాయన రోమలో హఠాత్తుగా మాయమయ్యాడు. అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోరినట్లు మరుసటి నెలలో అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. ఒక పెద్ద రష్యన్ గూఢచారి తమ వైపు ఫిరాయించాడని అమెరికన్లు సంతోషం గుద్దు కున్నారు.

ఇంతలోనే శ్రీ యుర్‌చెంకో గత సోమవారం ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయంలో ప్రత్యేకమైన సి.ఐ.ఎ. తమను ఎత్తుకు పోయి బందించిందని ఆరోపించాడు. అమెరికా ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. శ్రీ యుర్‌చెంకో రోమ్‌లోని అమెరికా రాయబార కార్యాలయానికి స్వయంగా వచ్చి ఆశ్రయం కోరారని అమెరికా అధికారులు చెప్పారు.

అమెరికావదలి వెళ్ళేలోపల శ్రీ యుర్‌చెంకోను కలవనివ్వాలని అమెరికా విదేశాంగ శాఖ అధికారులు డిమాండ్ చేశారు. మంగళవారంనాడు అతనితో ఇంటర్వ్యూ తరువాత శ్రీ యుర్‌చెంకో స్వచ్ఛందంగానే స్వదేశం వెళ్తున్నాడని అమెరికా అధికారులు అంగీకరించారు.

అమెరికా స్త్రీలతో పాకిస్తానీల పెండ్లి కేవలం నాటకం!

వాషింగ్టన్, నవంబరు 8

అమెరికాలో స్థిరపడేందుకు పొందడానికి వీలుగా అమెరికన్ స్త్రీలతో దిబ్బపెళ్లింది పెండ్లిండ్లు జరిపించారన్న నేరం నలుగురు పాకిస్తానీల విషయంలో నిర్ధారణ అయిందని అలెగ్జాండ్రియాలోని ఫెడరల్ గ్రాండ్‌జూరీ అభిప్రాయపడ్డారు.

అబ్దుర్‌ఖాన్, మహమద్ అందుల్‌ఖాన్ ఇద్దరూ ఇమిగ్రేషన్ ఎజంటు ఎలైన్ పాం. ఫియర్ పాక్స్ పోలీసు అధికారి పెర్రి మెకిడనాల్‌లను వివాహం చేసుకున్నారు. ఇందుకు సుల్తాన్ జనాయతుల్లా, మంజూర్ ఎ. చౌదరి సహాయ పడ్డారు.

పెండ్లి చేసుకునే అమ్మాయికి వేయి డాలర్లు చొప్పున, ఆ అమ్మాయిని వరిచయం చేసేవారికి 600 డాలర్లు చొప్పున ఇచ్చారు. ఈ వివాహాలు జరిగినాదాంపత్య జీవనం సాగిలేదు. పెండ్లి అయినట్లు పత్రాలు అందుకోగానే అతను విడాకులు ఇచ్చేస్తాడు.



ఆదోని ఓవర్ బ్రిడ్జి ఇనుప కడ్డీలు కనబడుతున్న దృశ్యం. మరికొన్ని చోట్ల కడ్డీలు బయటికి వచ్చి వాహనాలకు ప్రమాదాన్ని కలిగిస్తూన్నాయి.

లారీలకు, కార్లకు ఇనుపకడ్డీల దెబ్బ

ఆదోని, నవంబరు 8.

ఆదోని ఓవరు బ్రిడ్జిపై గల రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బ్రిడ్జి ప్రయాణికులకు, వాహనాలకు ప్రమాదకరంగా తయారయింది.

సుమారు రు. 29.6 లక్షల వ్యయంతో ఈ వంతెనను 1978లో మొదలు పెట్టి 1978లో పూర్తి చేశారు. ఈలోగా కంట్రాక్టర్లు, ఇంజనీర్లు చాలామంది వచ్చారు. పోయారు. చివరకు యీ వంతెనపై కాలరోడ్డు వంటిది వేశారు. రోడ్డు పై భాగంలో కాలు కరిగిపోయి గుంటలు ఏర్పడ్డాయి. ఇనుప కడ్డీలు బయటపడ్డాయి. కొన్ని చోట్ల ఈ కడ్డీలు తుప్పు పట్టి, విరిగి, పైకి మెలికలు తిరిగాయి.

పగటిపూట యీ కడ్డీల దెబ్బ తప్పించుకోగలిగినా రాత్రిపూట కార్లు, లారీలు, టైరు, అయిల్ ట్యాంకులు దెబ్బతింటూ, ప్రమాదాలకు దారితీస్తున్నాయి. వెంకటేశ్వర మ్మకులు చేపట్టాలని పారి శామికుడు శ్రీ తరుణ్‌కుమార్ విజ్ఞప్తి చేశాడు. (కం)

తె.దే.పం నుంచి జడ్‌పి అధ్యక్షుని బహిష్కరణ

హైదరాబాదు, నవంబర్ 8:

నిజామాబాద్ జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అశోక్ కుమార్‌సింగ్‌ను తెలుగుదేశం పార్టీనుండి బహిష్కరిస్తున్నట్లుగా పార్టీ రాష్ట్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది.

జిల్లా పరిషత్ ఇన్-చార్జి చైర్మెన్ శ్రీ అశోక్ కుమార్ సింగ్ అవినీతి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు కొంతకాలంగా ఆరోపణలు ఉన్నాయి. తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం ఈ ఆరోపణలను విచారించి శ్రీ సింగును తమ విధి నిర్వహణలో అవినీతి అక్రమ పద్ధతులు అవలంభించి నట్లుగా రుజువయిన మీదట క్రమశిక్షణ చర్య తీసుకొన్నట్లుగా ఈ ప్రకటనలో తెలియజేశాడు.

లంచం పుచ్చుకున్న ఎస్. ఐ. సస్పెన్షన్

సూర్యాపేట, నవంబరు 8:

గరిడేపల్లి పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ రాంప్రసాదు ఒకరి నుండి వెయ్యి రూపాయల లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖవారు పట్టుకున్నారు. ఎ. సి. బి. కేసు అధారంగా శ్రీ రాంప్రసాదును సస్పెండు చేశారు.

తాడిపత్రి వార్తలు

తాడిపత్రి సమితి 12 గ్రామాలలో అరువేల రూపాయలతో నిర్మించే గృహ పథకంకింద 845 యిళ్లు కడతారు. ఎస్ అర్ ఇపికింద 46 ప్రాథమికపాఠశాలా భవనాలు, ఒక అప్పర్ ప్రయిమరీ పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు. పుట్లూరు హరిజనవాడ, కుమ్మనమల గ్రామంలోనూ పాఠశాల భవనాలు నిర్మిస్తున్నారు.

తాడిపత్రి సమితిలో స్త్రైపం పథకం కింద 20 మందిని ఎంపిక చేశారు. వీరిలో పది మంది మహిళలు. మహిళల కోసం తాడిపత్రిలో దుస్తుల తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తారు.

* * *

తాడిపత్రి మండలంలో 80 మంది వికలాంగుల పేర్లను ప్రభుత్వానికి ఆర్థిక సహాయంకోసం పంపించారు.

* * *

తాడిపత్రి సమితిలోని కోమటికుంట చెరువు నుండి కాలువ తవ్వి నీటిని పల్లెకు నీరు సరఫరా చేయాలని ఆ గ్రామస్తులు సమితి అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డిని కోరారు.

Andhra Pradesh State Electricity Board

9.75% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు బాండ్లు 1998

(రెండవసీరీస్) రు. 800 లక్షలకు

పట్టి చెల్లింపు మరియు అసలు చెల్లింపుల గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గ్యారంటీ యివ్వబడింది.

ఇండియన్ ట్రస్ట్ యాక్టు క్రింద స్ట్రిక్ట్ సెక్యూరిటీలుగా యీబాండ్లు వుంటాయి మరియు ఇన్‌స్యూరెన్స్ యాక్టు మరియు బ్యాంకింగ్ కంపెనీల చట్టం మొక్క అవసరాలకై అనుమతిపొందిన సెక్యూరిటీగాకూడావుంటాయి

జారీధర 100 శాతం

28 నవంబర్ 1998 రోజు నాటికి సమానంగా చెల్లింపబడతాయి

బాండ్లు 28 నవంబర్ 1985 నాటి నుండి సగము లేదా చెక్కులలో అందుకోబడును. అయితే మొత్తం రు. 886 లక్షల సొమ్ముకు బాండ్లు చేరిన వెంటనే నోటీసు లేకుండా ముగింపబడును. అయితే 30 నవంబర్ నాడు బ్యాంకులు ముగిసిన తర్వాత తీసికొనబడవు.

మొదటి బహుమతి — రూ. 7,00,000/- T - 529879
కన్సోలేషన్ బహుమతి — రూ. 1000/-
U-529879 W-529879 X-529879 Y-529879
2వ బహుమతి — రూ. 50,000/- X - 482383

3వ బహుమతి	T	U	W	X	Y
రు.10,000/-	422608	500680	348642	411040	483090
4వ బహుమతి	478713	475783	143942	557426	558530
రు.1,000/-	228586	247064	125528	415886	453705
	565978	479806	505814	249663	135376
	521185	114459	444574	402155	212245
	104332	401118	121376	533916	558551
5వ బహుమతి	562336	516358	160935	175868	400202
రు. 500/-	396513	304873	238063	353927	404221
	288834	278885	232564	169424	400447
	240499	513618	128922	364812	429792
	100558	423209	483404	124150	322436
	137010	223698	539186	151368	105808
	472749	430076	487002	283385	112375
	442928	136804	221750	271666	432771
	581317	214173	543429	586065	358125
	582932	123323	373356	436086	456161

ఆరవ బహుమతి రు. 100/- వంతున మొదటి బహుమతి చివరగల మూడు సంఖ్యలు 879తో అంతమగు అన్ని టిక్కెట్లకు. అన్ని సీరీస్‌లలో.

ఏడవ బహుమతి రు. 50/- వంతున 2వ బహుమతి చివరగల మూడు సంఖ్యలు 383తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

ఎనిమిదవ బహుమతి రు.10/- వంతున చివరి రెండు సంఖ్యలు29తో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

తొమ్మిదవ బహుమతి రు. 5/- వంతున చివరి రెండు సంఖ్యలు 44 మరియు 30 లతో అంతమగు అన్ని టిక్కెట్లకు, అన్ని సీరీస్‌లలో.

బహుమతి విజేతలు గెలుపొందిన టిక్కెట్ల వెనుకవైపున తమ సంతకం చేసి లేదా వేలిముద్ర వేసి పూర్తిపేరు, అడ్రసు వ్రాయవలెను. గెలుపొందిన టిక్కెట్లను డైరెక్టరేట్ ఆఫ్ స్టేట్‌లాటరీస్, త్రివేంద్రంవారికి దాఖలుపరచవలెను. మొదటిబహుమతి విజేత తన పాస్‌పోర్టుసైజు ఫొటోలు రెండింటిని దాఖలుపర్చవలెను. రు. 1000 రు. 500 రు. 100 రు. 50 రు. 10 రు, 5 గెలుపొందిన ఢిల్లీ పరిసర ప్రాంతముల వారికి బహుమతి మొత్తము లాటరీ ఆఫీసరు (కేరళ), న్యూఢిల్లీ వారు చెల్లించెదరు. రు, 10 రు. 5ల బహుమతి గెలుపొందిన బెంగుళూరు పరిసరప్రాంతాలవారికి లాటరీ ఆఫీసరు (కేరళ) బెంగుళూరు వారు చెల్లించెదరు రు, 10 రు, 5 ల బహుమతి గెలుపొంది టిక్కెట్లను నేకరించి రిజిస్టరు చార్జీలు రు. 0-50 పైసలు మినహాయించుకొని బహుమతి మొత్తం చెల్లించడానికి ఏజెంట్లుకుకూడా అనుమతించబడి ఉన్నారు. ఫలితాలుప్రకటనలో ఏంతో శ్రద్ధగైకొనబడినది. అయినప్పటికీ విజేతలు కేరళ ప్రభుత్వ గజెట్‌లో తమ నెంబర్లు సరిపోల్చుకొనవలెను. గరిష్టసంఖ్యలో టిక్కెట్లు అమ్మినందుకు ఏజెంట్ల బహుమతికి అర్హులైన ఏజెంట్లు.

(1) ఎం. మహ్మద్‌ఖాన్ అండ్ బ్రదర్స్, లక్కీసెంటర్, ఈస్ట్‌ఫోర్టు, త్రివేంద్రం. రూ.2000 (2) సి. విద్యాధరన్, మంజల బేకరి,జెట్టిరోడ్, అలెప్పీ- రూ. 1000 (3) వి. ఆర్. మాధవి, 14. చందాసాహెబ్‌వీధి, మద్రాస్-14 - రూ. 1000 (4) ఎస్. ఎన్. మణియన్, హవుస్ ఆఫ్ లాటరీస్, జి.బి. రోడ్, పాల్గాట్-రూ. 500 (5) శ్రీమహాలక్ష్మిహోల్ నెం.3 మెజెస్టిక్ థియేటర్ ఎదుట, బెంగుళూరు-9 రూ. 500 (6) జి.ఎల్. అగర్వాల్, న్యూహోటల్‌ప్యారెన్, త్రిచూర్-1-రూ. 250 (7) ఎస్.ఎం. హుస్సేన్‌ఖాన్, కైరాలి లక్కీ ఏజెన్సీ, 21/56, బిగ్ మార్కెట్ రోడ్ సమీపం, కోలకోడ్, కె.కె. జిల్లా- రూ. 250 (8) జి. ఎస్. భాతీయా, భాతీయా లక్కీ సెంటర్, కొత్తగుజరాత్ కాటన్ మిల్లు ఎదుట, ఎర్గారోడ్, అహమ్మదాబాద్- 10- రూ.200 (9) డి. ఎస్. వెంకటనారాయణశెట్టి, క్లాత్‌మర్చంటీ, పాడ్డపేట, కోలార్-రూ. 200.

తదుపరి గెలుపు అవకాశము 19.11.1985
231 వ డ్రాలో మొదటిబహుమతి రు. 7 లక్షలు
టిక్కెట్లు A, B, C, D, మరియు E సీరీస్‌లు
టిక్కెట్ వెల: రెండు రూపాయలు మాత్రం
Gram : 'KERLOT' Phone : 65230/65193/63448

కె. మాధవన్ పిళ్ళయ్,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్,
వికాస్ భవన్, త్రివేంద్రం-695033

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938–1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. ఆశ్వయుజ బ. ఏకాదశి: శనివారం

1985 వ సం. నవంబరు 9: శనివారం. బ. ఏకాదశి: వ. 9-10, ఉ.వ.: సా.5-25. వర్జ్యం: రా. 1-02 మొదలు 2-29 వరకు.

1985 వ సం. నవంబరు 10: ఆదివారం. బ. ద్వాదశి: వ. 6-24, త్రయోదశి: రా. 3-09, హస్త: వ. 3-11. వర్జ్యం: రా. 10-18 మొదలు 11-43 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. ఆశ్వయుజ బ. ఏకాదశి: శనివారం

మరొక సత్వర నిర్ణయం

శ్రీ రాజీవ్‌గాంధీ నిర్ణయాలు అతి వేగంగా తీసుకునే వారు అన్న పేరు సంపాదించుకోగలిగారు. చివరికి ఫలితాలు ఎలాగ ఉన్నప్పటికీ పంజాబు సమస్య పరిష్కారంకోసం సాహసంతో కూడిన పనులు కొన్ని చేశారు. పంజాబు తరువాత అస్సామ్‌లో చిక్కులని విడదియ్యటానికి ఉపక్రమించి శ్రీ రాజీవ్‌గాంధీ ముందు ఉద్యమం నాయకులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ పిమ్మట అస్సామ్‌లో ఎన్నికల తేదీ ప్రకటింపచేశారు. డిసెంబరు 16న ఎన్నికలు జరగగలవని ఎన్నికల కమిషనరు శ్రీ త్రివేదీ వెల్లడించారు. రాజకీయ నిర్ణయాలమాట అటుఉంచి ఇది చాలా పనికల్పించే విషయం. అస్సామ్‌లో ఎన్నోరకాల విదేశాలవారు ఉన్నారు. విదేశాలవారు ఎవరు, అన్న ప్రశ్నకే సమాధానం చెప్పటం కష్టంగా ఉంటోంది. అటువంటప్పుడు అతివేగంగా వోటరుల జాబితాని తయారు చెయ్యటం అన్నది మాటలుకాదు. ముందు జనాభా లెక్కవంటిది ఒకటి జరిగింది. ఇదే ఒక పెద్దపని. ఇది జరిగిన తరువాత 8 లక్షల 14 వేలమంది తమ పేర్లులని వోటరుల జాబితాలో చేర్చమని అడగగా వారి దరఖాస్తులని పరిశీలించారు. ఇది ఇలాగ ఉండగా 11 లక్షల 14 వేల మంది అభ్యంతరాలనికూడా పరిశీలించారు. చివరి పరిశీలన నవంబరు 5 నాడు అయిపోతే నవంబరు 6న ప్రకటన చేశారు. ఇది చురుకుగా పనిచెయ్యటం కాకపోతే ఇంకేమీ కాదని అనిపిస్తుంది. [అస్సామ్ శాసన సభని రద్దుచేశారు. అందుచేత ఇంత తొందరగా కార్యాలు ముగించవలిసి వచ్చింది కాని ఏమయినా ఈవేగం ప్రశంసనీయమే.] శ్రీ రాజీవ్‌గాంధీ చొరవని మెచ్చుకుంటే ఎన్నికల కమిషనరు శ్రీ త్రివేదీ సామర్థ్యాన్ని సయితం పొగడాలి.

ఈసారి ఎన్నికలు ప్రశాంతంగానే నడుస్తాయని అనుకోవాలి. ఇంతకిముందు అస్సామ్‌లో అవి అంత సాఫీగా జరగలేదంటే దానికి కేంద్రంలో అధికారంలో ఉన్నవారు అనుసరించిన విధానాలే కారణం. పంజాబులో సిక్కు అతివాదులు ఏమిచేసినా ఊరుకుంటూ అస్సామ్‌లో విదేశాలవారి సంఖ్య పెరిగిపోతోందని ఆందోళన చేసినవారిని అణిచివేశారు. ఇది ఏవిధంగా చూసినా న్యాయం కాదు. బంగళాదేష్‌నుంచి వచ్చిన బెంగాలీ మహమ్మదీయులు తాము అస్సామీయులమని చెప్పుకుని కొన్ని ప్రయోజనాలు పొందటం అస్సామీ భాష మాటలాడే వారికి కష్టం కలిగిస్తే, బంగళాదేష్‌నుంచి వలస వచ్చినవారిచేత హింసకి గురిఅయిన స్థానిక బెంగాలీల సంగతి వేరే చెప్పనక్కరలేదు. మిశ్రమ జనసంఖ్యకల రాష్ట్రం అనతగిన అస్సామ్ సమస్యలు చాలా క్లిష్టమయినవే కాని అధిక సంఖ్యాకుల న్యాయమయిన కోరికలని తోసిపుచ్చటం ఏమాత్రం సరికాదు.

అస్సామ్‌లో ఉద్యమంలో పాలుగొన్నవారు కొందరు సయితం హింసకి ఒడిగట్టారన్న ఆరోపణలు వెలువడ్డాయి. ఎవరు హింసకి పాలుపడినా తప్పే. హింసని అపటానికి తగిన చర్యలు తీసుకోవలిసిందే కాని అసలు సమస్యని పట్టించుకోకపోతే పరిష్కారం అన్నది అసలే వీలుకాదు. శ్రీ రాజీవ్‌గాంధీ తీసుకున్న నిర్ణయం అస్సాంలో అల్పసంఖ్యాకులకి సంతృప్తికరంగా లేదన్న వార్తలు కొన్ని వెలువడ్డాయి. ఇది ఒక దురదృష్టకరమయిన పరిణామం. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు సత్యానికి ప్రాధాన్యం ఇవ్వకపోవటంచేతనే ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అనకతప్పదు. పంజాబులోనూ ఒకవిధంగా ఇదే జరిగింది. శ్రీమతి ఇందిరాగాంధీ అప్పటిలో అకాలీలు కొందరి ప్రచారంలోని అబద్ధాలని ఖండించకుండా ఉండిపోయారు. ఒక స్థాయిదాటిన తరువాత వాదోపవాదాలు సక్రమంగా జరిగే అవకాశం ఉండదు. ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అస్సామ్‌లో అల్పసంఖ్యాకుల భయాందోళనలు తొలగిపోవటానికి తగిన కృషి జరగాలి. అల్పసంఖ్యాకుల సంగతి ఇలాగ ఉండగా అధికసంఖ్యాకుల భయాందోళనలని తొలగించటానికి కృషిచెయ్యాలి. వివాదాలు పెంచేవారు అస్సామ్ ముఖ్యమంత్రిగా ఉండరాదు. ఈ విషయంలో ఇటు కాంగ్రెసు-ఐ వారూ, అటు అస్సామ్ ఉద్యమం నాయకులూ తగిన జాగ్రత్తలు తీసుకోగలరని ఆశించాలి.

నారాయణరెడ్డి - కర్పూర వసంతరాయలు

తెలుగులో చారిత్రక కావ్యాలు ఒక కాలం, ప్రాచీనులు, ఆధునికులుకూడా చారిత్రక కావ్యాలు రాశారు. నారాయణరెడ్డిగారి కర్పూర వసంత రాయలు కావ్యం చారిత్రకమైనది. ఈ కావ్యంలో కనిపించే కుమారగిరిరెడ్డి, కాటయవేమారెడ్డి, రాణి, లకుమ పాత్రలు మాత్రమేచారిత్రకమైనవి. ఈకావ్యంలో కథ కేవలం కల్పితం. కర్పూర వసంతరాయలు కావ్యం 1957లో నారాయణరెడ్డిగారు ప్రచురించారు. పల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఆంగ్లంలో రాసిన హిస్టరీ ఆఫ్ రెడ్డి కింగ్ డమ్స్ అనే గ్రంథంలో కుమారగిరి ప్రభువు వృత్తాంతం తనసీ కావ్యరచనకు పురికొల్పిందని ప్రకటించారు.

క్రీ.శ. 1386-1402 కుమారగిరి రెడ్డి పరిపాలనా కాలమని చారిత్రకుల అభిప్రాయం. అనవేమారెడ్డికి సంతానం లేకపోవటం వల్లఆయన పురాణానంతరం అతని అన్న అనపోతారెడ్డి కుమారుడు కుమారగిరి రెడ్డి సింహాసన మెక్కాడని చరిత్ర చెబుతోంది. కుమారగిరి రెడ్డి సునాయాసంగా రాజ్యానికిరాలేదు. వారసులైనపెదకోటివేమారెడ్డిసంతానంవ్యతిరేకత ఉంది. వారసులు జరిపిన అంతరంగ యుద్ధం ముగిసిం తరువాత 1386లో కుమారగిరి రాజ్యాధికారానికి వచ్చాడు.

తన బావగారైన కాటయవేమునికి పరిపాలనా బాధ్యతలు అప్పగించి తాను సంగీత నాట్యాల్లో కాలక్షేపం చేశాడు. వసంతరాయలు, కర్పూర వసంతరాయలు అనేవి ఇతని బిరుదులు, ప్రతిసంవత్సరం వసంతోత్సవాలు కుమారగిరి నిర్వహించేవాడు. అవి చైత్రశుద్ధ త్రయోదశి మొదలు తొమ్మిదిరోజులు జరిగేవట. ఈ వసంతోత్సవాలలోనే లకుమనతను చూసినది. లకుమా ప్రభావమే మొత్తంకావ్యమంతా పడుచుకుంది. లకుమా, కుమారగిరుల ప్రణయ వృత్తాంతానికి చారిత్రకమైన ఆధారాలేమీ లేవు. సోమశేఖర శర్మగారి గ్రంథంలో 428వ పేజీలో దాన్సు ప్రకరణంలో లకుమాదేవి పేడను ప్రఖ్యాత నాట్యకత్తెగా పేర్కొనటం జరిగింది. అంతకుమించి లకుమాదేవిని గురించి ఎక్కువ చారిత్రక వివరాలు ఎమీ తెలియవు. బాలశౌరిరెడ్డి హిందీలో రాసిన లకుమ నవలను రాజగోపాల నాయుడు తెలుగులోకి అనువదించి ప్రకటించారు. ఇది 1977లోఅచ్చుఅయింది. దాంట్లో ద్వారపారెడ్డి అనే సేనాపతి యుద్ధంనుంచి తిరిగివస్తూ బావట్ల భావనారాయణ స్వామి దేవాలయంలో నృత్యం చేస్తుండగా లకుమను పట్టుకొచ్చి కుమారగిరికి కానుకగా సమర్పించినట్లు ఉంది. లకుమ కుమారగిరిరెడ్డిల ప్రణయగాథ అయిన కర్పూర వసంత రాయలు కావ్యానికి భూమిక రాస్తూ నారాయణరెడ్డిగారు ఇట్లా అన్నారు. "...చారిత్రక సత్యాల పునాదుల మీదనే ఈ కావ్యం నిర్మించాను. దీనిలోని కథ మాత్రం కేవలం కల్పితం... ఈ కావ్యాన్నినేను చిరకాలం నుండి అనుసరిస్తున్న మాత్రాచ్ఛందస్సులోనే వ్రాసినాను. మాత్రాచ్ఛందస్సులో కూడా మంచి కావ్యాలు వ్రాయవచ్చుననే గట్టి నమ్మకంకలవాణ్ణి నేను." నారాయణరెడ్డిగారు అన్నట్లగానే మాత్రాచ్ఛందంలో ఈ కర్పూర వసంత రాయలు గొప్ప కావ్యం.

ఇది బదు ఆశ్వాసాల కావ్యం. మొదటి ఆశ్వాసంలో వసంతోత్సవం, కుమారగిరి లకుమ నృత్యాన్ని చూడటం, ఆ నృత్యానికి ప్రభావితుడు కావటం కథ. రెండవ ఆశ్వాసంలో కుమారగిరి, లకుమల మానసికావస్థల చిత్రణ. కుమారగిరి లకుమను రాజనర్తకిగ చేయవలెనన్న కోర్కెను కాటయవేమునకు చెప్పటం కథ. మూడవ ఆశ్వాసంలో లకుమా, కుమారగిరుల ప్రణయయాత్రా ప్రారంభకథ. నాల్గవ ఆశ్వాసంలో లకుమా, కుమారగిరుల ప్రణయం. తేళిపందిరం, కాటయవేమున విజయోత్సవం కథ. పంచమాశ్వాసంలో మహారాణి లకుమను రాజును వీడిపోవునట్లుగా అర్థించటం. లకుమ నృత్యం చేస్తూ బాటతో పోరుచుపని తనువు చాలించటంతో కావ్యం ముగుస్తుంది. ఏ ప్రకరణంలో కథ ఏదైనా మొత్తం కావ్యానికి ప్రాణ ప్రధానమైన కథ కుమార గిరి, లకుమల ప్రణయ వృత్తాంతం. కావ్యం విషాదాంతమే. ఈ బదు ఆశ్వాసాల్లో ఈ కల్పిత రసరమణీయ గాథను క్రమక్రమాభివృద్ధి చెందించటంలో నారాయణరెడ్డిగారు ప్రదర్శించిన శిల్ప రచనా నైపుణ్యం విశిష్టమైనది. మాత్రాచ్ఛందంలో తెలుగుతనం కొత్త పోకళ్ళు పోయింది. నారాయణరెడ్డిగారి రలం మాత్రాచ్ఛందస్సులలో ఎన్ని మలుపులైనా తిరుగుతుంది. ఎన్ని మెరికలైనా తిప్పుతుంది. కాటయ వేముడు కుమారగిరిని

వృధుని మూడవ కంటి చిచ్చున
బడి శరీరము విడిన మదునికి
మిమ్ము బొటరనజ్ఞలేరూ
పమ్ము సర్పినవాడు నుమ్మా

అని అనటంలో ఒక ధ్వని ఉన్నది. రెడ్డిగారు ఈ కావ్యంలో ఎక్కడా అటు లకుమనుగాని, ఇటు కుమారగిరినిగాని శారీరక వర్ణన చేసినట్లు కనబడదు. ఈ పాదాల్లో కుమారగిరి సౌందర్యాన్ని చెప్పకుండా చెప్పినట్లయింది, లకుమాదేవి అందాన్ని వర్ణించడంలో కూడా రెడ్డిగారు ఈ పద్ధతినే అవలంబించారు. ఇలా వర్ణించడంలో రెడ్డిగారిపై అంతకు ముందు తీరమైన భావకవుల ప్రభావం ఉంటే ఉండవచ్చు. లకుమాదేవి నృత్యంలో పతాక హస్త ముద్రను, పల్లవ హస్త ముద్రను, ముకుళ ముద్రను, త్రిపుర హస్తాన్ని పట్టింది. ఈ హస్తముద్రలను ప్రత్యేకించి, పేర్కొనటంలో ఒక ఔచిత్యం ఉంది పతాక హస్తముద్రలో రాజు విజయాన్ని కోరటం ధ్వనించింది. పల్లవ హస్త ముద్రలో పూలువెదజల్లటం అనే భావం ధ్వనించింది. కనుకనే కుమారగిరి ఆమె పట్టినహస్త ముద్రలకు తనపై పారిజాతాల జల్లు కురిసిందేమో అనుకున్నాడు. ముకుళహస్తంలో రాజు నర్తకిని చూడనట్లుగా చూశాడు. నర్తకి త్రిపురహస్త పట్టినప్పుడు తన మనస్సులో త్రిపుర సంగీతాన్ని విన్నాడు రాజు.

వారానికోరోజు

రేని ముగ్ధ మనస్సులోన మన్మథుని
ఆ రవబాణ సమతరించినది
రేని స్నిగ్ధ హృదాంతరాన అపృ
తాంశు పడు
నేదవ కళయెన్నుర్రించినది

నిత్యానికి మన్మథుని బాణాలు అవే. చంద్రుని కళలు పరహారే. లకుమాదేవి మన్మథుని అరవ బాణంగా. చంద్రుని పదిహేనవ కళగా స్ఫురించిందంటే ఆమె సౌందర్యం వర్ణనకు, శక్తాలకు అందలేదన్నమాట, రాజుకు అదే చెన్నెలో, చెన్నెలే అమోఘాతెలియలేదు. చెన్నెలే స్త్రీ వేషంధరించి, లకుమగా రూపుకట్టినట్లు కనుపించింది రాజుకు. మృదంగం ద్రుతలయను పల్కుటంతో, లకుమాచరణాంగం ఆడటంతో రాజు తన్మయుడు, చిన్మయుడు, లకుమాలగ్న పంచప్రాణుడయ్యాడు. ప్రణయకథకు ఇదిప్రారంభం.

రెండవ ఆశ్వాసమంతాభావ కవితా లక్షణమైన విప్రలంభానికి ప్రతీక. ఈ విప్రలంభ మానసికావస్థలో రెడ్డిగారు ప్రబంధ మార్గాన్ని అనుసరించలేదు. భావకవులు వియోగ దుఃఖ మార్గాన్ని అనుసరించలేదు, వియోగ దుఃఖం అనంతంగా పర్యవసించక మానసికానంద వ్యవస్థ అటు కుమారగిరికి. ఇటు లకుమకు అవ్యక్తానుభూతినే కలిగించింది.

అల్లనాటి పురూరవుని ముం
దవతరించిన ఊర్వశికివలె
నేటి కొమరగిరీశ్వరుని ధ్యా
న్యాటి లోపల లకుమనిచ్చెను

ఈ పోలికే కావ్యపరమార్థాన్ని చెబుతోంది ఊర్వశీ పురూరవుల ప్రేమికులు కాని వారి ప్రేమ శాశ్వతం కాలేదు, నియమభ్రష్టుడైన పురూరవుని వదలి ఊర్వశి లేచిపోతుంది. కామంవేడు ధర్మశృంగారంవేడు. పురూరవుడు కామాతురుడు. అతనికి సౌందర్యదాసికాని, సౌందర్యానుభూతి లేదు. కుమారగిరి, లకుమల ప్రేమవిలాసంకూడా తాత్కాలికమే, కళాధారుడైన ప్రభువు. రాజ్యాన్ని కాపాడవలసిన ప్రభువు కేవలంశరీరానికి ప్రాధాన్యం ఇవ్వటం పతనావస్థనే సూచిస్తుంది. ఈ మాదుసు కావ్యంలో నాల్గవ ఆశ్వాసంలో కవి చెప్పాడు.

భక్తియును రక్తియును ప్రభువు
జీవితమందు
పర్యాయ పదములై పోయె
క్రమముగారేని జీవనమహాప్రబంధమున
రక్తి మాత్రము నిలిచిపోయె
తొలుత లకుమా కింకి
ణులకు రాయుండు ముగ్ధుండయ్యె
ఆ పెనుక ఆమె తను
లావణ్యమునకు దాసుండయ్యె

కథ ఈవిధంగా మారుతుంది కనుకనే ఊర్వశీ పురూరవులను జ్ఞప్తికి తెచ్చాడు నారాయణరెడ్డిగారు. లకుమ దేవదాసి అని ఒక సమాచారం ఉంది. ఆమె గతంలో తనుచేసిన నృత్యంలో వసంతోత్సవనాటి అనుభూతి ఉండిఉంగదు. అందుచేతనే-

ఎన్ని మారులు గజ్జెకట్టి న
టించ లేదు: మరేలనో అప్ప
డంత రంగమునందు దమదువు
లదరినట్టుల స్ఫురణ మయ్యెను.

అనుకుంటుంది. లకుమా నాట్యభంగిమలలోనే వసంతరాణియమనేనాట్యశాస్త్రాన్ని రచించిన రాజు హృదయం శరీర రూపణ్యానికి లొంగిపోవటం పతనావస్థే. మూడవ ఆశ్వాసఆరంభంలోనే అంతంలో జరగబోయే విషాదాన్ని ధ్వనించాడు రెడ్డిగారు.

రేనిలో వెన్నెలుల మేడలు
రాణిలో తిమిరంపు నీడలు
కాటయవేమునిలోన రెండును
కలిసిపోయిన సందెఛాయలు.

ఇక్కడ చెప్పిన సూచ్యార్థ సూచన అనే ప్రాచీన శిల్పవివరణ కావ్యాంతంలో కాని అర్థంకాదు.

లకుమాదేవి వేశ్యఅయినా మరేమైనా ఆమె పాత్రచిత్రీకరణ ఈ కావ్యంలో మహోన్నత శిఖరాల అంచుల్ని తాకింది. సమిష్టి క్షేమంకోసం తన కళనేకాదు, ప్రణయాన్నే కాదు, ప్రాణాన్నే త్యాగం చేసింది. లకుమాదేవి ప్రేమ మహోన్నత మనటానికి ఈ పాదాలు చాలు.

నేను పునర్జన్మమెత్తి
చేసి ప్రయాణసికరా ప
హాలయమో మీ యువ హృద
యముగా జన్మింతునగాక!

రాణి లకుమాదేవి వద్దకు వచ్చి కుమారగిరిని వదలమని అభ్యర్థించినపుడు లకుమాదేవి లోలాయమాన స్థితి, చివరకు రాజ్యక్షేమంకోసం తననుతాను అర్పించుకోవటం లకుమ వ్యక్తిత్వానికి నిదర్శనాలు. తన లోకన్నులు వెలిగించిన రసానంద దీపం రాజు, తనులేని లోకం రాజు నకు నరకకూపం. లకుమలో సంఘర్షణను రెడ్డిగారు చిత్రించినరీతి ఆ పాత్ర ఔచిత్యానికి మణిదీపం లాంటిది. లకుమ ఒక నిశ్చయానికి వచ్చిన విమ్మట ఆమె నిర్ణయాన్ని ఆమె రూపంద్వారా ధ్వనింపచేశాడు నారాయణరెడ్డిగారు.

ఆనాడు లకుమ రమ్య శరీరమున
చండి
కా భయద సౌందర్యకాంతులు
విసాళించె
ఆనాడులకు మనిర్వేణియై ఉన్మత్త
వాణియై గోపిత గ్లానియై రూపించె
శివతాండవంలో బాటతో పోరుచుకొని అంతమైంది లకుమ. ఆమె విషాదాంత కథానాయిక. రాజ్య క్షేమంకోసం తనను తాను రాజ్యానికి అర్పించుకొంది.

రెడ్డి రాజుల చరిత్రలో ఒక సూక్ష్మమైన అంశాన్ని తీసుకొని ఒక విషాదాంత ప్రణయకావ్యాన్ని నారాయణరెడ్డిగారు నిర్మించాడు. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఛందస్సుని ప్రయోగించటంలో నేర్పరి అయి ఉంటాడు. నారాయణరెడ్డి గారు మాత్రాచ్ఛందంలో సర్వసమగ్ర కవితా కిల్బిషాన్ని ప్రదర్శించగల సమర్థులు. ఆయన వదన కవిత్వం రాస్తున్న మాత్రాచ్ఛందస్సుల సడకను మరచిపోడు. ఏ కవికైనా కీర్తి తెచ్చే కావ్యాలు ఉన్నై అని నమ్మితే కర్పూర వసంతరాయలు కావ్యం నారాయణరెడ్డి గారి కవితా శక్తికి పట్టిన హారతి అని అనుకొనవచ్చు. గొప్ప కావ్యాలు అనేవి తెలుగులో ఉంటే కర్పూర వసంత రాయలు గొప్పకావ్యం.

- టి. యల్. కాంతారావు.

పజ్రాన్ని పజ్రంతోనే కొయ్యాలి

ఆర్యా, ఎట్టకేలకు కామన్‌వెల్త్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం దక్షిణాఫ్రికాను ఏకాకిగా చేసి జాత్యాంహకార ధోరణి విడిచిపెట్టక పోయినట్లయితే ఆర్థిక చర్యలు గైకొనేందుకు నిర్ణయించటం ఒక రకంగా హర్షదాయకమైననూ ఈ సమావేశ ముఖ్యోద్దేశం దెబ్బతిన్నట్లుగానే యున్నది. ఎందువలనంటే మొట్టమొదట నుండి కూడా బ్రిటిష్ ప్రధాన మంత్రిణి మార్గరెట్ థాచర్ ఈ ఆర్థిక చర్యలు గైకొనుటకు అయిష్టంగానే వుండటం కడు శోచనీయం. ముఖ్యంగా వాణిజ్యపరంగా బ్రిటిష్, అమెరికా దేశములు ఎంతో లాభం పొందుతూనే ఉన్నాయన్నది జగద్విదితమే. ఈ సందర్భంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిన దేశములకు అమెరికా సహాయం చేయదన్నది దక్షిణాఫ్రికా వ్యవహారములు చూసే అమెరికా సీనియర్ అధికారి ప్రకటించటం గమనార్హం. 1962 లోనే దక్షిణాఫ్రికాకు ధనము దిగుమతి చేయకూడదని అంతర్జాతీయ సంస్థ తీర్మానించినప్పటికి కాల్టెక్స్ మొదలయిన సంస్థలు ఈ నియమాన్ని ఉల్లంఘించి అచ్చట బొగ్గునుండి చమురు తయారుచేయటకు కూడా సహాయం చేయటం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఆ తీర్మానం అమలు జరుగలేదు. ఇక కామన్‌వెల్త్ దేశాలు యింకా అరుదూపములు గడువు ఇవ్వటం చాలా ఆశ్చర్యముగానే వుంది.

ప్రపంచ సభ్య దేశములు కోరిననూ మొలాయిస్‌ని ఉరి తీయటం మానని కఠోరమయిన నిర్ణయం గైకొన్నది. అఫ్రికా ప్రభుత్వం మీద కఠినమయిన చర్యలు తీసుకుంటేనే తప్ప ఆ ప్రభుత్వానికి బుద్ధి, ఆ దేశ ప్రజలకు స్వేచ్ఛరాదని ఘంటాపథంగా చెప్పవచ్చు. అందుకే వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యాలన్నాడు.

మల్లాది వెంకట శ్రీరామ శాస్త్రి, దవశేశ్వరం- 533125.

"రమ్యంగా ఉన్నాయి"

ఆర్యా, 23-10-85 "దసరా ప్రత్యేక అనుబంధం" ఆప్రెట్ ప్రింట్‌తో చాలా ఆకర్షణీయంగా వుంది. ముఖ్యంగా "చిరంజీవి" చిత్రము- దసరా విశేషాలు- పద్యాలు. ఎంతో రమ్యంగా వున్నాయి.

ఎం. శివాజీ, మోదుకూరు-522321.

షెల్టర్ లేదు

ఆర్యా: కొండపల్లి గ్రామంలో నీటి ఐస్సుల స్టాపులలో కొత్త బస్ షెల్టర్స్ నిర్మించవలసినదిగా ప్రజలు కోరుచున్నారు ఇవి లేనందున ఎండవచ్చినా- వర్షం వచ్చినా ఐస్సులకోసం ఎదురుచూసేవారు, ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఎండగాని, వర్షంగాని వచ్చినప్పుడు ప్రజలు ఏ చెట్టుక్రిందనో, ఏ హోటల్ నందో తల దూర్చ వలసి వస్తున్నది.

డి. నరసింహారావు, భవానమ్మ గుడి వద్ద, కొండపల్లి- 521228.

శుభాకాంక్షలు

ఆర్యా: మన భారతదేశ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ గారు బ్రిటన్, బహామాస్, క్యూబా, బ.రా.స., నెదర్లాండ్స్ మొదలగు దేశములు విజయవంతముగా పర్యటించి వచ్చిన శుభసందర్భములో ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

యాతం త్రిమూర్తులు, శేరాఫ్ సురేష్ కిశోర్, గొల్లవానితిప్ప 534239.

లేఖలు

ఉత్తరకాండ

—యమిశెల పద్మకుమారస్వామి.

2వ సర్గ

సర్వస్తు పూపభోగ్యత్వాత్ రమ్యత్వా త్కాననస్యద
నిత్యతస్తా స్తుతం దేశం గత్వా క్రీడంతి కన్యకాః 10

ఆ వనం అన్ని ఋతువులలో అనుకూల ప్రకృతి శోభతో రమణీయమై కమనీయమై ఉండేది కనుక ఆ కన్యకలు అక్కడకు వెళ్ళి క్రీడించేవారు.

దేశస్య రమణీయత్వా త్పులస్త్యో యత్రసద్విజః
గాయంత్యో వాదయంత్యశ్చ లాసయం త్యస్తదైవచ 11
మునేస్తపస్విన స్తస్య విష్ణుం చక్రురనిందితాః

ఆదేశం అంత చక్కనిది, అన్ని విధాలా పులస్త్యుని నివాసానికి అనుకూలమైనట్లే స్వేచ్ఛగా అటపాటలకు అనుగుణంగా ఉందని ఆ కన్యకలు అక్కడకు చేరి వాద్యాలు మ్రోగిస్తూ పాడుతూ ఆడుతూ ఉండడం- అతని తపస్సు నిశ్చలంగా సాగుతుందా?

అథరుష్టో మహాతేజా వ్యాజహార మహామునిః 12

మరి భరించలేకపోయాడు. తేజస్సు మూర్తీభవించినట్టున్న పులస్త్యుడు అన్నాడు ఆ కన్యకల నుద్దేశించి.

యా మే దర్శన్ మాగచ్ఛేత్ సా గర్భం ధారయిష్యతి

"ఈ క్షణం నుంచి నా కంటపడిన కన్య గర్భవతి అవుతుంది- అని- అంతే శాపవాక్కు- పలికేడన్నమాట.

తాస్తు సర్వాః ప్రతిక్రుత్య తస్య వాక్యం మహాత్మనః 13
బ్రహ్మశాప భయాద్భీతాః తందేశం నోపచక్రముః

ఆ కన్యలంతా మునిమాట విన్నారు. ఆ మాట పడునైన ఈపెట్టును మించి బ్రహ్మశాపముగా భావించి భయపడి ఆ చోటికి వెళ్ళడం మానివేశారు.

తృణబిందోస్తు రాజర్షేః తనయా నళినీ పరత్ 14

ఆ ఆశ్రయ యజమాని రాజర్షి తృణబిందుడుకదా. అతని కూతురు ఆ శాపవాక్కు వినలేదు.

(సశేషం)

ఓయిలీ సీరియల్

[గత సంచిక తరువాయి]

20 జీవితంలో ఏనాడూ రానంత కోపం వచ్చింది గున్నాదానికి. ఆ ఆవేశంలో ఒప్పు తెలియలేదు. వెళ్ళి తాయారమ్మను ఇష్టంవచ్చినట్లు రెండుచేతులతో బాదేశాడు. మధ్యలో వెంకటాచారి వచ్చి అడ్డుకోకపోతే ఆమెను చంపేసి వుండేవాడేమో?

"పాపిష్టదానా... నువ్వు మనిషివి కావే, నీకు మనసంటూలేదే... పెళ్ళైంది మొదలు నేను ఏనాడైనా సుఖపడ్డానా? సంతోషంగా క్షణకాలానా... ఎక్కడికక్కడ పరిపెట్టుకొని, నీమాటే నెగ్గిస్తూ కాలం గడుపుతుంటే మంచి చెడు విచక్షణ లేకుండా నీయిష్టం వచ్చినట్లు వేలకాలాన... ఇంతకాలం నాది మంచితనం. దాన్ని నువ్వు అలసత్వంగా భావించుకున్నావ్... ఇకనుంచీ మాత్రం అలా జరగటానికి వీలులేదు.. నేను చెప్పినట్లు నడుచుకోవాలి. కుక్కినపేనులా పడి వుండాలి... లేదా నీదారి నీదే, నాదారి నాదే," అని హెచ్చరించి అక్కణ్ణుంచీ బయటికి వెళ్ళిపోయాడు గున్నాధం.

తను కాపురానికి వచ్చిన- ఇన్ని సంవత్సరాల్లో ఏనాడూ చేయి చేసుకోని రాయన ఈవేళ ఇలా చావదాదాడేమిటా... నిజంగా ఏదో మర్చేవచ్చింది ఆ మనిషిలో... తను మూర్ఖంగా ప్రవర్తిస్తే అన్నంతసనీ చేస్తాడేమో.... భర్తను కాదని తను ఎక్కడికి వెళ్ళగలదు? అయినా ఎవడున్నాడని తనకు- తర్కవితర్కాల్లో పడింది తాయారమ్మ.

అసలు ఆ రోజు గున్నాధానికి అంత కోపం రావటానికి కారణం భార్య నోడుకారి తనసేదో అన్నందుకు కాదు, ఆమె అవకాశం చిక్కినప్పుడల్లా పుత్రుడు రాలైన శ్యామలప్పను నిందించటం జతగుతోంది. కూడదని చెప్పినా వినిపించుకోవటంలేదు ఆమె. పైగా తనకు. శ్యామలప్పకు మధ్య ఏదో సంబంధాన్ని అంటగట్టటం- అది సహించలేకే ఉగ్రుడైపోయాడు గున్నాధం.

★ ★ ★

అనారోగ్యంతో బాధపడుతున్న జాన్ తండ్రి అకస్మాత్తుగాపోయాడు. జాన్ ఒంటరివాడైయ్యాడు.

అసలే అలిలాష వుండీ కాలేజీలో చేరి చదవలేకపోతున్నందుకు దిగులుతో క్రుగ్గిపోతున్నాడు. అలాంటిది అనుకోకుండా తండ్రికూడా పోవటంతో అతడికి జీవితం మీద పూర్తిగా నిరాశ అయిపోదేరింది.

జాన్‌కు మిత్రుడైనందుకేమో రవిదీ అదే పరిస్థితి... తన అన్న- ఆరోగ్యం ఏమీ బావుండలేదు. ఇంట్లో పూటగడవటం కష్టంగా వుంది. అక్క బాధ ఎంత వరకని తోడ్పడగలుగుతాడు?

కాలేజీలో చేరి చదవాలనీ. విద్యలో ఉన్నతికి ఎగబ్రాకి- భవిష్యత్తులో పెద్ద ఆఫీసరై బాబులాంటి ధనమదాంధులకు తగిన బుద్ధి చెప్పాలని కలలు గన్నాడు... ఇప్పుడు బ్రతకటానికే మార్గం కనిపించటంలేదు మరి... అన్నయ్యలానే తనూ ఏ కొట్లోనో గుమాస్తాగా కుదిరితే వందో రెండొందలో వస్తయ్... ఆ కాస్త డబ్బు ఇంట్లో ఏ మూలకు... భవిష్యత్తంతా గుమాస్తాగానే వుండిపోవాలి. అంతకుమించి ఎదగలేము...

... మనసునిండా అశాంతి. ఇంట్లో తన వాళ్ళ కష్టాలు కన్నీళ్ళు చూడలేకపోతున్నాడు... అందరికీ నిరుపయోగంగా మారిన తను బ్రతికినా ఒకటే చచ్చినా ఒకటే అన్నభావన కలుగుతోంది.

జాన్ ఇంట్లో కూర్చొని ఇద్దరూ ఒకళ్ళ కష్టాలు ఒకళ్ళకు చెప్పుకొని బాధపడ్డాడు.

"మనలాంటి వాళ్ళు బ్రతికి లాభంలేదు... మిత్రులుగా ఇద్దరమూ కలిచచ్చిపోదాం... మన బావును గురించి పేపర్లో వస్తుంది... మనకు మేలు జరగకపోయినా మనవంటి పేదలకు గుర్తింపు వస్తుంది" అంటూ ఓ నిర్ణయానికి వచ్చాడు చివరికి... తర్వాత "తమ బలవన్మరణానికి పూర్తి బాధ్యత మన వ్యవస్థదే" అన్న భావం స్ఫురించేలా ఓ కాగితం కూడా రాశాడు.

బ్రిడ్జిమీంచీ నదిలోకి దూకి చనిపోవాలనుకున్నారు. అలాగే బయలుదేరారు.

అదృష్టమో, దురదృష్టమో మరి. దారిలో వాళ్ళకు వీరన్న కలిశాడు.

వీరన్న జాన్‌కు బాగా తెలుసు, రవికి అంతగా తెలియదు... జాన్, వీరన్న లది ఒకే పేట. చిన్నప్పుడు కలిసి చదువుకున్నారు. ఎనిమిదో తరగతిలోనే చదువుకు గుడ్‌బై చెప్పాడు వీరన్న. నుడీ బావుండి మరికొంతవరకు చదవగలిగాడు జాన్.

"ఏంటిరా, జాన్! ఎందాకా బయలుదేరావ్... ఈ కుర్రాడు ఎవడు?" అడిగాడు వీరన్న.

రవిని తన మిత్రుడుగా పరిచయం చేసి, "విశేషాలేమున్నయ్‌రా వీరన్నా... మానాన్న పోయింది నీకూ తెలుసుగదా?" అన్నాడు జాన్.

"ఎంటీ. మీ నాన్న పోయాడా! ఎప్పుడురా?"

"నీకు తెలియదా?"

"ఎట్టా తెలుస్తుందిరా! నేను మనపేటకురాక రెణ్ణెల్లు అయింది... ఇప్పుడేగా ఇంటి ముఖం చూస్తుంటా?"

"అలాగా!... వీరన్నా! మా నాన్నపోయాడు. నేను ఒంటరిగా మిగిరిపోయాను" కన్నీళ్ళు ఆగిలేదు జ

కడగాబ్దినుండి భవనానికై ఎదురుచూస్తున్న పలకం

వర్లాకిమిడి, నవంబరు 8 : పాత పట్నంలో జూనియర్ కళాశాలకి 1975 ఫిబ్రవరి 16న బొబ్బిలి కుమార్‌రాజా శ్రీ రావు వెంకటగోపాలకృష్ణా రంగారావు శంకుస్థాపన చేశారు. నాటి కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి పంచాయితీరాజ్ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ విచ్చేశారు. కాని పదేళ్ళు గడిచినా ఇంతవరకూ భవన నిర్మాణము జరగలేదు. ఇప్పటి1974లో జూనియర్ కళాశాలను ప్రారంభించారు. కళాశాలకు

వసతి లేనందు వల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో తాత్కాలికంగా తరగతులను నిర్వహించడానికి నిర్ణయించారు. అప్పట్లో మొత్తం విద్యార్థులు 200 మంది. యిప్పుడు ఆ విద్యార్థుల సంఖ్య 1100 లకు పెరిగింది. ఉన్నత పాఠశాల్లో జూనియర్ కళాశాలను చేర్చినందున పాఠశాల విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది. ఈ విషయమై ఎన్ని విన్నపాలు వెళ్ళినా ప్రభుత్వం కాని, కమిటీ కాని ఏమి పట్టించుకొనుటలేదు.

ఇంటర్‌మీడియమ్ తరగతులను వరంగల్లైన పెద్దలలోను నిర్వహిస్తున్నారు. వెంటనే కళాశాల భవన నిర్మాణమైతే తగిన వర్యలు తీసుకోవలసినదిగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుచున్నారు. (క)

తల్లి నిర్లక్ష్యం పసిపాప మృతి

బళ్ళారి, నవంబరు 8 : బళ్ళారి కొలుబళారు దొడ్డి వీధిలో ఏడాది పసిపాప మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఇంటిలో అడుకొంటూ బయటికి వచ్చి అక్కడే ఉన్న నీటి తొట్టిలోకి అకస్మికంగా పడి మృతి చెందింది. ఆ పాపతల్లి ఇంట్లో నిదుర పోతుండగా యీ దుర్ఘటన సంభవించింది. నీటికోసం వచ్చిన ఆ పాప ఆత్మయ్య, నీటిలో తేలాడు శవాన్ని చూసి గగ్గోలు కక్కుంది. తల్లి నిర్లక్ష్యంతో జరిగిన ఈ దుర్ఘటన అక్కడివారిని ఎంతో కలత పరిచింది.

గంగాకళ్యాణం

హడగళి, హగరి బొమ్మనహళ్ళి తాలూకాలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు వారికి గంగాకళ్యాణం పథకం క్రింద సెప్టెంబరు 85 నుండి నీటి పాడుదల పథకాన్ని ప్రభుత్వం వారు ప్రారంభించారు. మొత్తం 17గురు రైతులకేమాభివృద్ధికై ఆసక్తి వహించి. 22.5 హెక్టార్ల భూమిని పై పథకంక్రింద నీటి సదుపాయం కలిగించారని నీటిపాడుదల విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీ బి. యం. చంద్రశేఖరప్పగారు. ఒక ప్రకటనలో తెలియజేశారు.

కరువు

బళ్ళారి పరిసర గ్రామాలలో సకాలములో వర్షాలు లేక పత్తి, వరి, వేరుశెనగ, తొన్న పంటలు ఎండిపోయి, రైతు కూలీలకు పని లేక ఇతర ప్రదేశాలకు వలస వెళ్ళుతున్నారు. పశుగ్రాసానికి తీవ్రమైన ఎద్దడికి రైతులు తట్టుకోలేక తమ పశువులను అమ్మడమో, కసాయిలకి వ్యవడమో జరుగుతోంది.

కరాటే స్కూలు

సౌత్ ఇండియన్ నెల్సన్ డిఫెన్స్ ఆఫ్ ఇండియన్ కరాటే స్కూలుకు కుటుంబ కళ్యాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి డా॥ ఎ. పుష్పవతి అకస్మిక్ అగమనం చేసి విద్యార్థి విద్యార్థినీలను పలుకరించి, బాలికలు కూడా కరాటే నేర్చుకోవడం చూసి వారు హర్షించారు.

కరాటే శిక్షకులు శ్రీ దత్తాత్రేయ, రెడ్డిగారు మంత్రిగారిని శాలువతో గౌరవించారు.

హెడ్ కో గృహాల నిర్మాణం

హోస్పేట తాలూకా గ్రామ ప్రాంతాలలో మొత్తం 321 గృహాలను నిర్మించాలని ప్రతీ సంవత్సరం తలపెట్టే, ఇప్పటికి 10,04,386. రూపాయల ఖర్చుతో 155 గృహాలను నిర్మించి సత్వరలక్ష్యం జరిగిందని మిగిలిన 166 గృహాల నిర్మాణం వివిధ దశల్లో వుందని తాలూకాభివృద్ధి అధికారి శ్రీ జి. సుబ్బలింగయ్య తెలియచేశారు.

గుడివాడ తె. దే. కమిటీ కార్యవర్గం

గుడివాడ, నవంబరు 8 : పట్టణ తెలుగుదేశంపార్టీ వార్డుల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఇటీవల శ్రీ యార్లగడ్డ మధుసూదనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ క్రింది సభ్యులను కో-ఆప్షన్ చేసుకొన్నాడు. శ్రీ గోపి, సింహాచలం, శ్రీ తుమ్మల పిచ్చయ్య, నీల్దా నారాయణరావు, శ్రీ కట్టా ఆంజనేయులు, శ్రీ అబ్దుల్ హక్, ఘంటసాల అంజమ్మ, భూస్ ప్రకాష్.

తరువాత గుడివాడ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు డా. అల్లీ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ క్రిందివారిని నూతనంగా ఎన్నుకొన్నారు.

గుడివాడ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు డా. గోర్జి సింహాచలం, ఉపాధ్యక్షులుగా శ్రీ వీరిశెట్టి ఆంజనేయులు, కార్యదర్శిగా శ్రీ లోట ప్రసాద్, కోశాధికారిగా శ్రీ గోగినేని వెంకట్రావు, సహాయకార్యదర్శిగా శ్రీ షేక్ ఇబ్రహీంలను ఎన్నుకొన్నారు.

రాధా వర్ధంతి అన్నదానం

గుడివాడలో వంగవీటి రాధా 11వ వర్ధంతి సందర్భంగా రాధా మిత్రమండలి సహకారంతో సుమారు మూడువేల మందికి అన్నదానంచేశారు. శ్రీ సుంకర నాగమహేశ్వరరావు, శ్రీ పెద్దిలోయిన గాంధి, శ్రీ లోణాధి సుబ్బారావులు పాల్గొన్నారు. (క)

గుబ్బలవారిపాలెంకు విద్యుత్‌కై విజ్ఞప్తి

కొత్తపేట, నవంబరు 8 : ఇక్కడికి 4 కి. మీ. దూరంలోని అవిడి శివాడు గుబ్బలవారిపాలెంనకు వెంటనే విద్యుత్ సరఫరా నందించవలసిందిగా ఆ గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆ గ్రామానికి విద్యుత్ సరఫరాచేసే ప్రతిపాదన ఎంతోకాలంగా ఉన్నప్పటికి 22 మంది దరఖాస్తుదారుల తీవ్ర కృషి ఫలితంగా గత సంవత్సరం విద్యుత్‌శాఖ స్తంభాలువేసి పని ప్రారంభించుటకు ఆదేశాలు జారీచేశారు. కాని ఇంతవరకు అసలు పని ప్రారంభించలేదని దరఖాస్తుదారులలో ఒకరైన శ్రీ వి. సత్యనారాయణ తెలిపారు.

కేవలం అర కిలోమీటరు దూరం విద్యుత్ వైనులు వేయవలసివుంది. ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా వలన గృహాల వినియోగంకేగాక, వ్యవసాయ పంపుసెట్లకు బాగా ఉపయోగపడ్తుందని అందువల్ల వెంటనే విద్యుత్‌ను సరఫరా చేయవలసిందని ఆ గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. (క)



నవంబర్‌లో విస్తారంగా వర్షాలు

నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని నిర్ణీత ప్రదేశాలలో వుండగల గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలను, రోజుకు 2.5 మి మీ. మించి వర్షంపడే రోజుల సంఖ్యను పైపటంలో చూపటం జరిగింది. కడచిన 16 సంవత్సరాలలో నవంబర్‌లో ఆంధ్ర కోస్తాను తాకిన తుఫానుమార్గాలు కూడా పటంలో చూపబడినాయి. నవంబర్ నెలలో నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు 200 నుంచి 300 మి. మీ. వర్షం పడవచ్చు. తెలంగాణాలోని ఉత్తరజిల్లాలలో కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీల సెలిసెస్ కన్నా తక్కువస్థాయికి వెళ్ళవచ్చు. నవంబర్‌లో రాగల వాయుగుండంలో, తుఫానులవల్ల కోస్తాలో విస్తారంగా వర్షాలు, పెనుగాలులు సముద్రపుటలలు సంభవించవచ్చు.

—దేశిరాజు కృష్ణారావు.

రైతుకు మంచి ఆదాయం తెస్తున్న మరువము

అనాదిగా భారతదేశంలో ప్రత్యేకించి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూర్ రాష్ట్రాలలో మరువమును సాగు చేస్తున్నారు. ఈ మరువాన్ని పూలహారాల తయారీలో విస్తృతంగా వినియోగిస్తున్నారు.

పచ్చి "మరువము" ఆకులలో త్వరగా నూనెను కొనుటకు అభివృద్ధి పొందిన అవిరి అయ్యే, సుగంధ తైలం 0.2 శాతము వుంటుంది. 10 శాతం తేమ వున్న ఆకులలో 1.2 శాతము నూనె వుంటుంది. సాధారణంగా 30 శాతము తేమ వున్న ఆకులో 0.8 శాతము నూనె వుంటుంది. అనగా కిలో ఆకులో 8 గ్రాముల సుగంధ తైలం వుంటుంది.

"మరువము" నుండి తీసిన సుగంధపు నూనెను కొనుటకు అభివృద్ధి పొందిన దేశాలు ముఖ్యంగా అమెరికా, ఇంగ్లాండు జపాన్ మొదలగు దేశాల వాడ అవృత కనపడుస్తున్నాడు. నూనెను మనం తయారుచేసి ఇతర దేశాలకు పంపిస్తే "మరువము" నుండి తీసిన నూనెను సుగంధ ద్రవ్యంగానూ, పొగాకు, మత్తు పానీయాలు, కేక్స్, తినుబండారాలలో నుపాసన వచ్చుటకై వినియోగిస్తున్నారు.

పూలహారాలు, తయారీకై "మరువము"ను సంవత్సరము పొడవునసాగు చేసి, వాడుకొనవచ్చును. విత్తనం వేసిన రెండు నెలల తర్వాత "మరువము" కోతకు వస్తుంది. నూనె కోసం సాగు చేసినసమయాలలో విత్తనంవేసిన నాలుగు నెలల తర్వాత ఫిబ్రవరి మార్చి నెలలదాకా పెంచి బాగా పూత పూసిన తర్వాత కోతకోయాలి. మళ్ళి కాల్చి పంట (పిలక పంట) ప్రతిరెండు నెలల కొకసారి కోయవచ్చును. పూత సమయంలోను, కోత సమయంలోను మబ్బులు పట్టి వర్షాలు పడితే, నూనె దిగుబడి, దాని నాణ్యత తగ్గుతాయి.

చిన్న, చిన్న ఎత్తైన మడులు తయారు చేసుకోవాలి. ఒక హెక్టారుపొలంలో నాడు పెంచటానికి సుమారు ఒకటిన్నర కేజీల విత్తనము అవసరము. అలా కాకుండా రెమ్మలను నాటాలనుకుంటె హెక్టారు విస్తీర్ణానికి అడుకిలోల మరువం రెమ్మలు అవసరమవుతాయి.

"మరువము" మొక్కలు త్వరగా ఆరోగ్యంగా పెరుగుటకు 10 గ్రాముల యూరియా 10 లీ॥ నీళ్ళలో కలిపి, రెండున్నర సెంట్ల భూమిలో స్ప్రే చేయాలి. ఈ యూరియా నీళ్ళలో ఒక గ్రాము చక్కెర లేక బెల్లం కలుపవలెను. ప్రతిమడి 10 అడుగులపొడవు 3 అడుగులు వెడల్పు వుండునట్లు చూడవలెను. తేమను గమనించి రోజు విడచి రోజుగాని రెండు మూడు రోజులకొకసారి నీటి తడి వేయాలి. "మరువము" సాగు చేసిన భూమిలో ఎటువంటిపరిస్థితిలోనూ కూడా నీరు నిల్వవుండ నీయరాదు, 60 కిలోల నత్రజని 40 కి॥భాస్వరం 40 కి॥ పొటాష్ హెక్టారుకు వేయాలి.

నాటువేసిన రెండు నెలల తర్వాత "మరువము"ను కోసి పువ్వహారాల తయారీలోనూ పూరగుత్తులు కట్టడంలోనూ, శిరోజాలంకరణకు వాడవచ్చును. ప్రతివారం కోత కోయవచ్చును. ప్రతి కోతకు సుమారు హెక్టారుకు 375కిలోలు దిగుబడివస్తుంది. నూనెకోసం అయితే ప్రతి రెండు నెలల కొకసారి కోత కోయాలి. మొదటి కోత నాటిన నాలుగు నెలల తర్వాత బాగా పూతపూసిన సమయంలో పదునైనకొడవండ్లతో పుదయం పూట కోసి కట్టకట్టి జాగ్రత్త చేయాలి. ప్రతి కోతలో దాదాపు ఒకటిన్నర టన్నుల మరువం (హెక్టారుకు) లభిస్తుంది. సంవత్సరానికి 8-10 టన్నుల పచ్చి మరువము వస్తుంది. దీని నుంచి 8 నుండి 10 కిలోల నూనె లభిస్తుంది. కిలోనూనె ఖరీదు 600 రూపాయలు వుంటుంది. అనంతపురంలో నున్న అయిల్ టెక్నాలాజికల్‌రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో "మరువము" నూనె తయారీ గురించి పరిశోధనలు జరుగుచున్నాయి.

నూనెకోసం సాగుచేస్తే 6-8 వేల రూపాయలు ఆదాయం (హెక్టారుకు) వస్తుంది. నేర్పుగల రైతులు ఇతర ఖర్చులు అన్నీపోనూ నికరంగా 4 వేలు మిగులుతుంది.

"మరువము" నూనెను భరీరైన సుగంధ సమ్మిశ్రితమైన సబ్బుల తయారీలో వాడుచున్నారు. కీళ్ళ నొప్పులు ఈ నూనె మర్దనంతో మాయం అవుతాయి. మెడపట్టును నివారించుటకు, పక్షవాతాన్ని నిర్మూలించుటకు, వంటినొప్పి నివారణకు ఈ నూనెను వాడుచున్నారు.

-హెచ్. అబ్దుల్ గఫూర్

హాస్టలు నుండి బాలికల మాయంపై దర్యాప్తు

కడరి, నవంబరు 8 : ఆగస్టు 14వ తేదీన "ఆంధ్రపత్రిక" లో "హాస్టలు బాలికలను మాయంచేసి బస్సెక్కించిన వ్యక్తి పరారీ" అనే వార్తపై దర్యాప్తు చేయటానికి అనంతపురంజిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ జి. వి. రామిరెడ్డి పూనుకున్నారు.

ఈ విషయం శాసన సభలో కూడా చర్చకు వచ్చింది. హాస్టలు మేట్రన్‌ను సస్పెండు చేశారు. హాస్టలులోనికి ట్యూటరుగా ప్రవేశించిన శ్రీ వి. ఎ. ఎస్. రావును పోలీసులు ఎందుకు వదిలేశారో అర్థంకావటంలేదని, అతడు పట్టణంలో వివిధ వర్గాలవారి దగ్గర డబ్బుపోగు చేసుకువెళ్ళినట్లు తనకు తెలిసిందని శ్రీ రెడ్డి అన్నాడు.

ఉద్యోగాలు, డిగ్రీలు యిప్పిస్తానని ఎంతోమందినిశ్రీ రావు మోసపుచ్చారని అయన చెప్పాడు. శ్రీ రావును హాస్టలులోనికి అనుమతించటం తప్ప మేట్రన్ మరే తప్పు చేయలేదని శ్రీ రెడ్డి అన్నారు, సబ్‌కలెక్టర్, మండలాధికారుల దర్యాప్తు నివేదికలు చూసిన తరువాత నిర్ణయం తీసుకుంటానని అయన తెలిపాడు.

అనంతపురం జిల్లాలో అదనంగా 34 హరిజన హాస్టళ్ళను ప్రారంభించనున్నట్లు శ్రీ రామిరెడ్డి వెల్లడించాడు. గతంలో ఒక హాస్టలులో 100, 140 మంది వుండేవారని, వంద మందికి ఒక హాస్టలు చొప్పున ఏర్పాటు చేయనున్నామని అయన తెలిపాడు. బాలురకు 29, బాలికలకు 5 హాస్టళ్ళు వార్డెన్లకు క్వార్టర్లుకూడా నిర్మిస్తామని అయన అన్నాడు. (కం)

శ్రీనాథపురంలో పాడి కేంద్రం

పీలేరు, నవంబరు 6: చిన్నగొట్టిగల్లు సమితిలోని శ్రీనాథపురంలో నిర్మింతలపెట్టిన డెయిరీ కాంప్లెక్స్‌కు అక్టోబరు ఆరువేల రూపాయలు పంజూరయ్యాయని సమితి ఇన్‌ఛార్జి అధ్యక్షుడు శ్రీ బి. వి. ఏ. భాస్కరరెడ్డి తెలిపాడు. ఈ కాంప్లెక్స్‌ను 12 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు. లబ్ధి దారులైన 26 మంది హరిజనులకు ఈ కాంప్లెక్స్‌లో ఆరువేల రూపాయల విలువగల ఇళ్ళు నిర్మిస్తారు. అవుల కొనుగోలు చేసేందుకు లబ్ధిదారులకు ఎనిమిదివేల రూపాయల వంతున సబ్సిడీ ఋణ సహాయం చేస్తున్నట్లు తెలిపాడు.

మిత్ర కళా సమితి

కాజ్ స్టూడియోలో "మిత్రకళాసమితి" వార్షికోత్సవ సమావేశంలో రంగస్థల నటుడు శ్రీ ఉద్యా మయూర్‌నాథ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కళా పోషణకు సరైన అవకాశం కలిగించితే మరింత అభివృద్ధి కాగలదని పేర్కొన్నాడు.

మిత్ర కళా సమితి కార్యదర్శి, శ్రీ యస్. షబ్బీర్‌అలీ, డైరెక్టరు శ్రీ వి. క్రిష్ణమూర్తి, శ్రీ జి. నాగభూషణం, శ్రీ చెంగయ్య, సుబ్రమణ్యం తదితర కళాకారులు పాల్గొన్నారు. (క)

ఆంజనేయస్వామి గుడికి విరాళాలకై విజ్ఞప్తి

కోరుకొండ, నవంబరు 8 : కోరుకొండ పంచాయితీ సమితి చినవంగలపూడి వద్ద గల గోదావరి గట్టుపై శ్రీ ఆంజనేయస్వామి వారి భక్తులు శ్రీ కొండవీర్రాజు ప్రోత్సాహంతో శ్రీ కవి నరసింహారావు దంపతులచే ఇటీవల ప్రతిష్ఠింపబడిన శ్రీ ఆంజనేయస్వామి వారి విగ్రహానికి గుడి నిర్మాణానికై భక్తులు, దాతలు విరివిగా విరాళాలు యిచ్చి స్వామి దయకుపాత్రులు కమ్మని భక్తశిఖామణి శ్రీ కొండవీర్రాజు, శ్రీ కవి నరసింహారావుగార్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా భక్తుల సంశయాలు, కోరికలు తీర్చుకొనేందుకు భక్త శిఖామణియగు శ్రీ కొండ వీర్రాజును కలుసుకొనితీర్చుకోవలసినదిగావిజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనమైన గోస్పం పార్కు

బళ్ళారి, నవంబరు 8 : బళ్ళారి పట్టణానికి మధ్యలో పార్కు ఉంది. విశ్రాంతి వేళల్లో యువకులు, యువజంటలు, రిటైర్డ్ ఉద్యోగులు పిల్లలువిహారంకొరకై పార్కుకువెళ్ళాలనినిశ్చయించుకొన్న వాళ్ళు ఈ పార్కును చూడగానే ఉన్న ఫళంగా మనసు మార్చుకొని ఎదురుగా వున్నమైదానంలో కూర్చోవడం జరుగుతుంది. ఆ పార్కులో చెట్లు చేమలు కాకుండా గబ్బిలాల గుంపులో పరాహాల వడసతో దోమలు ఈగలు యుమ్మనే నినాదాలతో , వెలిగిపోవడం. అటు చూస్తే ప్రభుత్వ కళాశాల, ఇటు చూస్తే రామవ నాటక కళాశాల, నడుమ చూస్తే ప్రభుత్వ కార్యాలయం, ఎడమ చూస్తే వాటర్ బూస్టర్ ఎంతో రద్దీ వున్న యీ ప్రాంతంలో ఈ పార్కును శ్యామలంగా... పునరుద్ధరిస్తే పాడులకు పార్కు గోడల మీద రోడ్డు ప్రక్కన కూర్చొనే యోగం తప్పుతుంది. స్థానిక రేడియో పార్కు మొక్కలతో. రీడింగు రూముతో, టి.వి.తో పునరుద్ధరించగా పట్టణ ప్రముఖ దారిలో నున్న ఈ పార్కు దీనావస్థను పురపాలక సంఘం వారు ఇప్పుడైన పునరుద్ధరించితే పట్టణానికి శోభ కలిగిస్తుందని స్థానికులు తెలియపడుస్తున్నారు.

★ దినఫలం ★

9-11-1985 శనివారం శక॥ సం॥ 1907 - కార్తీకం- 18

ఏమి శ్రమించినా ఈ దినం సాధింపగలిగిందేమీలేదని గ్రహిస్తారు. శత్రుబెడదనుండి, అప్పుల బెడదనుండి, తప్పించుకొంటే చాలుననుకొంటారు.

మీ స్థితియందు కొంత పెంపు కనిపిస్తుంది. మీరు రావలసిన డబ్బును గూర్చిన సందేహాలు తీరిపోతాయి. ఆదాయం అంది పుచ్చుకున్నట్లుగోపడుతుంది.

"వెనుకబోయిన తీగ కాళ్ళకు తగిలినట్లు" ఏనాడో మీకు దూరమైన మిత్రుడు తటస్థించనున్న సమయం, అయినా వెనుకటిలాగు సంచరించకండి.

చాలమంది గ్రామాంతరం వెళ్ళవలసిన అగత్యం ఏర్పడుతుంది. బహుశా అది వ్యవహార సంబంధం. అప్రయత్నంగా ధనాదాయమున్నది.

స్థితియందు కొంతమెరుగు. ఆదాయమందు అభివృద్ధి. శుభకార్యాలకవకాశం ఏర్పడగల సమయం. గ్రహించి మెలగండి.

ఎంత శ్రమించినా ప్రయోజనం లేదే. అని గ్రహింపగలుగుతారు. వ్యాపార రంగాన మీకు అభివృద్ధి చెప్పదగిన అంశం.

చేసిన పనినే మరలా చేయవలసిన అగత్యం. చేసిన పొరబాటును దిద్దుకోవటంతో, అడిగిన వారికి జవాబు చెప్పటంతో దినమంతా గడచిపోతుంది.

ఒకానొక వ్యవహారంలో, నిరుత్సాహత ఏర్పడుతుంది. బహుశా అది ప్రభుత్వ సంబంధం కావచ్చు. చేసే ఉద్యోగ సంబంధం కావచ్చు.

నూతన మిత్రులు కలిసే అవకాశమున్నది. నూతనాంశాలు గ్రహించే వీలున్నది. మీ స్థితి మెరుగు చేసికొనుటకు కావలసిన సూచనలేర్పడుతాయి.

అప్రయత్నంగా ధనలబ్ధి. చేసే వ్యాపారమందు వృద్ధి కొందరకు, సాహిత్య పరంగా సదవకాశాలు కొందరకు లభ్యంకాగల అవకాశాలున్నాయి.

మీకు కావలసినవారో, చిరకాలంగా పరిచయమైన వారో, ఈ దినం, ఒకానొక మీ వ్యవహారానికి సాయం చేయనున్నారు. గ్రహించి మెలగండి.

అప్రయత్నంగా ఆదాయం చేకూరుతుంది. అనుకొన్న కార్యకలాపాలు సాంగంగా నెరవేర్చికోగలుగుతారు. దినమంతా "యోగదాయకమే" అని తెలిసికొంటారు.

- విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

"ధర్మపీఠం దద్దరిల్లింది" రికార్డింగ్ సందర్భంలో

ఎ.వి.యం.లో "ధర్మపీఠం దద్దరిల్లింది"

ప్రముఖ పంపిణీసంస్థ అయిన శాయి కృష్ణ అధినేత.... శ్రీ భ్రమరాంబికా ఫిలిమ్స్ చిత్రనిర్మాత అయిన శ్రీ కోగంటి కేశవరావు దర్శకత్వ దాసరి నారాయణరావు దర్శకత్వంలో నటభూషణ శోభన్‌బాబు కథానాయకుడుగా నిర్మిస్తున్న తాజాచిత్రం "ధర్మపీఠం దద్దరిల్లింది" పూజ... తొలిపాట రికార్డింగ్ విజయదశమి రోజున ఉదయం 11 గంటలకు జరిగింది. చిత్రపరిశ్రమలోని ధారీ నిర్మాతలు... పలువురు ప్రముఖులు యీ పూజా కార్యక్రమానికి విచ్చేసి తమతమ అభినందనలు తెలిపారు.

"తెలతెలవారుచుండగా
ఎవరికీ తెలియకుండగా
పచ్చని చిన్నను కంటావు
చెప్పని కోగిరి యిస్తావు
ఉదయమా దీవించుమా"

అంటూ సాగిన పైపాటను దర్శకరత్న దాసరి వ్రాయగా పి. సుశీల-రాజ్‌సీతారాం పాడారు.

పూజా కార్యక్రమానికి ముందుగా దర్శకుడు దాసరి పాత్రికేయులతో మాట్లాడుతూ-

"కుటుంబకథా చిత్రల్లో ఓ విభిన్నమైన కథాంశంతో సాగే చిత్రకథ ఇది. ఇంతవరకూ శోభన్‌బాబు తన నటనా జీవితంలో నటించనటువంటి ఓ విభిన్నమైన పాత్రను పోషిస్తున్నారు. ముందుగా

సినిమా వార్తలు

యీ చిత్రానికి తమ టైటిల్‌ను యిచ్చిన శ్రీ సత్తిరాజు గారికి నా కృతజ్ఞతలు. చిత్రంలోని పాటలన్నిటినీ రాజ్‌సీతారాం చేత పాడిస్తున్నాము. నవంబర్ 20 నుంచి డిశంబర్ 20 వరకూ యీచిత్రం ఒకే షెడ్యూల్‌గా చిత్రనిర్మాణం జరిపి శోభన్‌బాబు జన్మదినమైన జనవరి 14న విడుదల చేస్తున్నాము" అని అన్నారు.

శోభన్‌బాబు హీరోగా నటిస్తున్న యీ చిత్రంలో ఇదుమంద నాయకి. సత్యనారాయణ, గొల్లపూడి, అల్లు రామలింగయ్య సుధాకర్, రాజేష్, రజని, రమాప్రభ ముఖ్య పాత్రధారులు.

శ్రీ భ్రమరాంబికా ఫిలిమ్స్ బేనర్‌పై నిర్మాణం అవుతున్న యీ చిత్రానికి సంగీతం-జె. వి. రాఘవులు, ఎడిటింగ్-జి. జి. కృష్ణారావు, కళ - మోహన్, ప్రొడక్షన్ - శాస్త్రి సాంకేతిక వర్గం. నిర్మాత- కోగంటి కేశవరావు; కథ... మాటలు... పాటలు... స్క్రీన్‌ప్లే... దర్శకత్వం-దాసరి నారాయణరావు.

వాహినీ 4వ ఫ్లోర్‌లో "కుట్ర"

యువనిర్మాత పింజల నాగేశ్వరరావు వి. యస్. ఆర్. పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న "కుట్ర" చిత్రం వాహినీ 4వ ఫ్లోర్‌లో ఉదయం 9.30 గం॥లకు సైలెంటుగా షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో అర్జున్ కథానాయకుడుగా పూర్ణిమ...సుహాసిని నాయికలు.

—జి. గన్



కృష్ణా: జగపతి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ (విజయవాడ) గుంటూరు: శ్రీమహేశ్వరీ పిక్చర్స్ (గుంటూరు) నెల్లూరు: శాంతి పిక్చర్స్ (నెల్లూరు) పెడ్డు: ఉషా పిక్చర్స్ (ఏలూరు) ఈస్ట్: రవి పిక్చర్స్ (రాజమండ్రి) వైజాగ్: శ్రీకాకుళం: శ్రీకాంతపట్నం (వైజాగ్) నైజాం: దుర్గా ఫిలిం (సికింద్రాబాద్) కొయలసీమ (అనంతపురం మినహా): శ్రీవీరబ్రహ్మేంద్ర కంబైన్స్ (గుంతకల్లు) చిత్తూరు: శ్రీ మహేశ్వరి మూవీ పిక్చర్స్ (తిరుపతి) కర్ణాటక: త్రివేణి మూవీస్ (బెంగుళూరు) తమిళనాడు: విజయాంబికా మూవీస్ (మద్రాసు)

నేడే విడుదల అన్నిముఖ్యకేంద్రాలతోపాటు: విశాఖపట్నం: రామకృష్ణ, నెల్లూరు: కావేరి, ఏలూరు: వెంకట్రామా, తెనాలి: లక్ష్మీ టాకీస్, తిరుపతి: మినీ ప్రతిప్ (A.C), కర్నూలు: పెన్నాటీ.

LAKSHMI PUBS.

కైజాం: శ్రీమతి కె.గీతాపావని త్రిగీతా ఫిలింస్, భీమవరం: శ్రీకాళ్ళుపాన ఫిలింస్, గుంటూరు: అనురాధ ఫిలింస్, పెడ్డు: శ్రీ లక్ష్మీ పిక్చర్స్, ఈస్ట్: శ్రీ జగన్నాథ్ ఫిలింస్, నెల్లూరు: శ్రీ వెంకటేశ్వర ఫిలింస్, చిత్తూరు: శ్రీ వెంకటకృష్ణా ఫిలింస్,